Regd No. N. 45 / M. 3813

10 2603

వెల ఒక అణా

గోలకొండ డైరీ

అయిపోవచ్చినవి

వెల ౧ రూపాయి

గోలకొండపత్రిక

ప్రతి సోమ గురు వారములందు వెలువడు జాతీయ పత్రిక

హిందువుల పండుగలు

కర్త సు. ప్రతాపరెడ్డి

౩౦౦ పుటలు ౫ పటాలు వెల ౧ రూ॥ మాత్రమే.

మేనేజరు గోలకొండపత్రిక

సంపుటము ౧౯ ★ హైద్రాబాదు, దక్కన్. శా. శ. ౧౮౬౩ వృషసం॥ర భాద్రపదశు॥౧౪ (౨౯-౧౧-౧౩౫౦ఫ.) గురువారము. ★ సంచిక ౩౫

తమ క్రొత్తవిజయములనుగూర్చి నాజీల ప్రకటనలు.

రష్యావారలు క్రొత్తగా ఖాళీచేసితిమనిన స్థలములు

హిట్లరు ముసోలినీల సమావేశములో యుద్ధభవిష్యత్తును గురించిన ఆలోచన

రష్యా జర్మనీలయుద్ధములో జర్మనుసేనలు వరుసగా ముందుకునడుచుచు క్రొత్త క్రొత్త చోటులను పట్టుకొనుచున్నట్లు జర్మనుప్రకటనలలో నున్నది- ఈప్రకటనలు రష్యనులచే ఖండించబడు చుండుటవల్ల అందులోనివారలకు ఆందోళనగా నున్నది. కొంత మునిగాడ పరిస్థితి ఆందోళనకరముగా చదగినదిగా నేయున్నదని పలువురు తలచుచున్నారు.

ఆగస్టు ౨౧ వ తేదీనుండి ౨౭ వ తేదీవరకు అన్నిరంగములయందును ఘోరమైనపోరాటము లు జరుగుచుండెననియు, రష్యా వారిప్రకటనలలో నున్నది- ఆగస్టు ౨౩ వ తేదీ నాటి జర్మనువార్తలలో మధ్యరంగమునను ఓ రష్యావారి సేనలు చుట్టుముట్టుకొని, భాగములు కొన్ని స్థానములను ఆక్రమించినట్లుగల దు. ఆగస్టు ౨౧, ౨౨ వ తేదీలలో రష్యావారిసేనలు మధ్యరంగమునందు గోమెల్ ప్రాంతములో జర్మనులకు చిక్కిన తమస్థానాలను తిరిగిరాబట్టుకొనుటకై పోరాడినందుకు ఫలితముగా ౯ గ్రామాలు చిక్కినట్లు రష్యావారిప్రకటనలో నున్నది-

అట్లు రష్యావారిచేతికి రాబట్టుకొనబడిన స్థలములను మరలపట్టుకొనుటకై జర్మనులుపోరాడినారని ఇంకివరకుజయముపొందినట్లు కానరాదు- రిగానుండిమాస్కోనగరానికి పోవుపై రులుమార్గమునకు అనుబంధ మనుజర్మను సేనలుఆక్రమించినట్లు ఆగస్టు ౨౭ వ తేదీనజర్మనులుప్రకటించినారు-

దక్షిణమున యుక్రెయినురంగములోను జర్మనులకు గొప్పవిజయములుకలిగినవి- ఆగస్టు ౨౪ వ తేదీనాటికి నీపరునదిమీద చర్కాసీని పట్టుకొని ఎగువనీపరునుదాటి, ౨౫ వ తేదీనాటికి నీపరుపాట్రోవ్స్కు-నుపట్టుకొని, నిప్రోస్ట్రాయిమునకట్టన డైమంటుచేసిరి- ౨౭ వ తేదీనాటికి నీపరునది పడమటిగట్టున ఒడెస్సానుండి ౧౫౦ మైళ్ళదూరములోనుండు చెరిస్లావుపట్టణమును పట్టుకొనిరి- ఆగస్టు ౨౭ వ తేదీన నీపర్ పెట్రోవ్స్కు-ను"యుజా"అనుపట్టణమును రష్యావారిసేనలు ఖాళీచేసినవి. దిగువ నీపర్ నదీప్రాంతంలో రష్యావారిసేనలు జర్మనులకు చిక్కినప్రదేశాలను తిరిగిరాబట్టుకొనుటకై పోరాడుచున్నారు- కొనిపంగేరియనులు వారలనుకదిమివేయుచున్నామనుచున్నారు.

ఉత్తరరంగంలో రష్యావారు ఫిన్లాండు సముద్రంనుండి సేనలనుఎస్టోనియాలోనికి చేర్చుటకుయత్నించగా జర్మనులుఆప్రయత్నమును భగ్నముచేసినట్లు ఆగస్టు ౨౮ వ తేదీనాటి జర్మనుప్రకటనలో నున్నది. ౨౫ వ తేదీనాటికి రష్యావారిసేనలు నోవ్గోరాడుముఖాళీచేసి వెనుకకుపోయినవి. దక్షిణమునుండియు, ఆగ్నేయమునుండియు లెనిన్గ్రాడు పైపుపోవుచున్నజర్మనుసేనలు లెనిన్గ్రాడునకుఇప్పటికి ౬౦ మైళ్ళ౧౨౦ కాలదూరములోనున్నవి. లడోగా సరస్సుకు, ఫిన్లాండుసముద్రమునకునుమధ్య ఫిన్నులుముందుకు నడచిపోవుచున్నారు: విబోర్గు రిముట్టడివేయబడినది.

ఆగస్టు ౨౫, ౨౬ వ తేదులలో వివిధరంగముల కూడా వారములలోకూడ అంతటను తీవ్రయుద్ధము జరిగినట్లు రష్యావారలప్రకటనలు, కొన్ని క్రొత్త చోటులనుపట్టుకొని మరికొంతదూరము ముందుకు జర్మనుసేనలుసాగినట్లు జర్మనుప్రకటనలను తెలుపుచున్నవి-

మధ్యరంగమునను గోమెల్ ప్రాంతములో రష్యావారిసేనలు జర్మనులునిర్మించిన రెండవదుర్గము లవరుసను కొన్నిచోట్లలో భేదించినట్లు రష్యావారుప్రకటించినారు- జర్మనుసేనలు కొల్లాచదరైపోయినవట- కానిజర్మనులు గోమెలునుదాటి ౮౦ మైళ్ళదూరము ముందుకుపోతిమని ప్రకటించినారు- ఇందువల్ల నీపర్ ప్రాంతమునకుపు పట్టణము నకును, ఖార్కోవునకు పారిశ్రామిక నగరమునకును జర్మనులవల్ల భయమేర్పడవచ్చును ఒడెస్సావద్ద పోరాటము తీవ్రముగాజరుగుచున్నట్లుఒకవార్తలోనున్నది.

ఇకదక్షిణరంగములో అనగా యుక్రెయినురంగములో రష్యావారలసేనలు నీపర్ నదిమీదకిరువు దక్షిణముగానుండు ఒకచోటునిపట్టుకొన్నట్లు జర్మనీతోకలసిపోరాడుచున్న హంగేరియనులు ఒప్పుకొనుచున్నారు- నీపర్ నదిపొడవున రష్యనులు పోగొట్టుకొన్న ప్రదేశములను తిరిగి రాబట్టుకొనుటకై పోరాడుచున్నారు-

ఉత్తరరంగంలో ఫిన్నులసేనలు కారీలియా ప్రాంతంలోని వైబోర్గునుపట్టుకొన్నట్లును, అక్కడినుండి రష్యావారిసేనలు ఖాళీచేసి వెళ్లిపోయినట్లును, లెనిన్గ్రాడునుండి మాస్కోకుపోవు రైలుమార్గమును జర్మనులుఅక్కడక్కడ భేదించినట్లును, ఎస్టోనియాప్రధాననగరమగు టాలినుకేవును, అన్నివిధములఅధునిక రక్షణములుగల బాల్టిక్ పోర్టుకేవును జర్మనులాక్రమించినట్లును- జర్మనులుఆగస్టు౨౯వ తేదీన ప్రకటించినారు- ఎస్టోనియాసరిహద్దున నోవోగ్రాడుకు దక్షిణమున రష్యావారిసేనలు ఇదివరలోపోగొట్టుకొన్న ప్రదేశాలనుతిరిగి రాబట్టుకొనుటకై పోరాడుచున్నవని ఒకవార్తవచ్చినది- ఈఉత్తరరంగంలో రష్యనుల ప్రతిఘటనచాలతీవ్రముగానున్నట్లు జర్మనురేడియోలో ఒప్పుకొనబడుచున్నది-

ఆగస్టు౨౫వ, ౨౬వ తేదీలలో ఫిన్లాండుసముద్రంలోజర్మనునౌకలకును రష్యనునౌకలకునుగొప్ప పోరాటము జరిగినట్లు ఒకఅమెరికావిలేఖరి తెలిపినాడు. ఈసముద్రంలో జర్మనులుకొన్ని రష్యావారిసేనలు గలఓడలను ముంచివేసిరట ఎస్టోనియానుచేరిన రేవల్ అనురేవునందు రష్యావారి సేనలను, యుద్ధసామగ్రిని (ఎస్టోనియానుండి బహుశా లెనిన్గ్రాడునకు కాబోలు) గొనిపోవుచుండిన గూడ్సోడలను, వాటికితోడుగానుండిన ఒక డిస్ట్రాయిరునౌకను. మరిరెండు యుద్ధనౌకలను ముంచివేసితిమని జర్మనులు ఆగస్టు౨౯వ తేదీన ప్రకటించినారు. కిరోవ్ రేవువద్ద ఒక పెద్ద క్రూయిజరును ఆయిదు యుద్ధనౌకలకును దెబ్బలనువేసితిమని కూడ జర్మనులు అదేతేదీనప్రకటించిరి. సేనలను, విమానాలకు నౌకలకు, యుద్ధసామగ్రులకు జర్మనులవాటికి ఎక్కువనష్టముకలిగించితిమని, రష్యావారలును, రష్యావారివాటికిఎక్కువనష్టము కలిగించితిమని జర్మనులుప్రకటించుచున్నారు. యుద్ధముజరిగిన మొదటిరెండునెలలలో రష్యావారిసైనికులు ౭లక్షలమందియు జర్మనుసైనికులు ౨౦లక్షలమంది యు సేవలోనికిరాకుండా చేయబడినట్లు ఆగస్టు౨౯వ తేదీన రష్యావారుప్రకటించి ౭-౫౦౦ టాంకులు, ౭౦౦౦తుపాకులు ౮౫౦౦ విమానాలు రష్యావారికినష్టమైనవని వారు చెప్పుకొన్నారు- జర్మనులు చెప్పేది ఏమనగా ౧౫౦౦౦౦౦మందికిపైగా రష్యాసైనికులను ఖైదీలనుగపట్టుకొంటిమనియు, ౧౪౦౦౦ టాంకులను, ౧౫౦౦౦తుపాకులను రష్యావారివాటిని పట్టుకొంటిమనియు ఆగస్టు౨౨వ తేదీన ప్రకటించినారు- రష్యావారికి ౧౧౨౫౦విమానాలు పాడైపోయినవట.

విమానాలయుద్ధాలలోను, విమానాలదాడులచేతను రష్యావారు ఆగస్టు ౧౫నుండి ౨౫వరకు మొత్తము౫౦౦జర్మనువిమానాలను నాశనము చేసిరట-అరోజులలో రష్యావారివి ౨౯౫ విమానాలు మాత్రమే పాడయ్యెనట.

ఇక జర్మనులు పట్టుకొంటిమనిన ప్రదేశాలు రష్యావారికిలేకుండా పోవుటవల్లరష్యావారికి కలిగేలాభనష్టాలను గమనింతము, ఎస్టోనియాలోని టాలినునగరము పోయినమాట నిజమేఅయినచో అదిరష్యావారికి చాలనష్టమేయనియు. అక్కడినుండి జర్మనుసేనలదండువచ్చి హాంగోమీదపడుటకు సౌకర్యమేర్పడుచున్నదనియు 'అబ్జర్వర్' లో వ్రాయబడినది-

వైబోర్గుపట్టుకొనుటలో ఫిన్నులపూర్వప్రదేశము పూర్తిగా ఫిన్నులవశమైనది. అందువల్ల ఫిన్నులిక యుద్ధముచాలించెదరని కొన్నివదంతులు లేచినవి- కానిఫిన్నులు అవిఅసత్యములనుచున్నారు-

ఇప్పుడుమరియొక రేడియోవార్తవచ్చినది- జర్మనులు విషవాయుసంచారమును అధికముగా రష్యాయుద్ధరంగమునకు పంపించినారట- దాని వెంటదానిని శత్రువులపైఉపయోగించుటకై ప్రత్యేకశిక్షణ నీయబడినదళములుకూడ పంపబడినవట-

హిట్లరు, ముసోలినీల సంప్రతింపు

ఆగస్టు౨౫వ తేదికిని ౨౯వ తేదికిని మధ్యరష్యా దక్షిణ రంగమునను ఉత్తరరంగమునను పోరాడుచున్నజర్మనుసేనకు సంబంధించిన ప్రధానకార్యాలయమందు హిట్లరునుముసోలినిదర్శించి ఉభయుల సైనికాధికారులు, రాజకీయాధికారులు సన్నిహితులైయుండగా యుద్ధవిషయములనుగూర్చియు సంభాషించిరట- రష్యాయుద్ధరంగంలో పోరాటుటకై ఇటాలియనుసేనలను ౦కమవి కున్నవగా పెంచవలెననియు, జర్మనీలోయుద్ధసామగ్రి ఉత్పత్తిని హెచ్చించుటకై ఇటాలీయు కార్మికులను ఎక్కువగాపంపవలెననియు హిట్లరు ముసోలినిగారిని కోరినట్లుకొందరు అనుకొనుచున్నారు- యుద్ధమునకరద్యతువులోను మీముతస్తువులోనుకూడ సాగింపవిషయమును గూర్చియు, ఫ్రాన్సునుండిఇటాలీయులు కోరుచున్న ప్రదేశములనుగురించి జర్మనీ వైఖరినిగూర్చియు, స్పెయిను యుద్ధములో చేరవలను మాటనుగురించియు, ఇటీవలజర్మనీచే ఆక్రాంతమైనక్రోషియా, సెర్బియా, గ్రీసులలోనిపరిస్థితినిగూర్చియు, హిట్లరు ముసోలినిగారలు మాట్లాడియుండవచ్చునని ఒకపత్రికలో వ్రాయబడినది.

ఈసమావేశమునకు ఇటలీ విదేశాంగశాఖమంత్రియగు సియానోగారు పోలేదు. వీరు సాధారణముగా ఇటువంటి ముఖ్యసమావేశాలలో ఉండెడివారు. ఇప్పుడువీరులేకుండుట ఏమని అనుమానముకలుగవచ్చును. అయినను జర్మనులుచేసిన ప్రకటనఏమనగా, సియానోగారికి శరీరము స్వస్థముగాలేదట-కాని సియానోగారు ఇటలీని రష్యా జర్మనీలయుద్ధములో తటస్థముగానుండవలెనని సలహానిచ్చిరను కారణమున నాజీలు వారిని విదేశాంగశాఖనుండి తొలగింపుటకై కోరిరనియు, అపకారము చేయబడెననియు ఆగస్టు ౨౮వ తేదినాటి ఒక రష్యావార్తలోనున్నది. ఇదేవిధముగా జర్మనీ విదేశాంగమంత్రియగు రిబ్బన్ట్రాపుగారును, జర్మనీ పెద్దబ్యాంకిలొక్క అధ్యక్షుడగు డాక్టర్ షాట్ గారును హిట్లరుగారి యుద్ధవిధానమునకు ప్రతికూలురనుకారణముచే వారలపదవుల నుండి తొలగించబడియున్నట్లుకూడ మాస్కోనగరంలో రష్యావారలు చెప్పుకొనుచున్నారట. ఇదినిజమైతే అంతకేకాబోలు ఇటీవల చాలరోజులుగా రిబ్బన్ట్రాఫ్, సియానోగారలమాటలు వినిపించుటలేదు, వారలసంగతులు తెలియుటలేదు

హంగరీవారిని రష్యాయుద్ధానికై మరియును డివిజనులసేనను పంపించవలెనని జర్మనులు ఒత్తిడిచేసినారట. అందుచే హంగరీలో ఇంకను క్రొత్తవారిని సైనికశిక్షణకై బలవంతముగా తీసికొనిపోవుచున్నారట.

ఇటీవల జర్మనులుపట్టుకొన్న గ్రీసు, సర్బియా క్రోషియాలలో పరిస్థితులనుగూర్చి హిట్లరు ముసోలినిగారలు ఆలోచించిరని వైనతెలుపబడినదిగదా! అక్కడిపరిస్థితులలో విశేషమేమియునవచ్చును-అనగా అక్కడ ప్రజలు జర్మనులు ఏర్పాటుచేసినఅధికారులకు ఏమాత్రమునెమ్మదిగా లొంగియుండక అల్లరులుపెట్టుచున్నారట-ఇటీవల సర్బియా, క్రోటులలో అట్టిఅల్లరివారలు ౧౫౦మంది దిగబడియుండినట్లు ఆగస్టు ౨౫వ తేదిన ఒకటస్థ దేశపువార్తవచ్చినది. క్రోషియాలో సైనుపక్షము వారు ఇటలీఅధికారులకు ప్రతికూలురై యున్నారట-అందుకై ఇటలీవారు అరాజ్యమందు ప్లూంనుండి మాంటినీగ్రోనువరకు సముద్రతీరప్రాంతము నాక్రమించుటకై గట్టిసేనలను పంపించుచున్నారట,

ఇతరములైన జర్మనుఎత్తులు

ఆగస్టు ౨౭వ తేదినాటి నాజీపార్టీవారి పత్రికలో స్వీడను, స్విట్జర్లాండు జర్మనులకైపువచ్చు ద్ధములో చేరవలెనని ఆక్షేపించబడినది-

బల్గేరియాలో జర్మనుసేనలసన్నాహములు అపరిమితంగా ఉన్నవి- ౧౨౦౦౦మంది సేనలకుపైగా జర్మనువారలుసీదాకుపాలింనికాలంలోనున్నవి ఇంకా పువెక్కువ సైనికసేనలురానున్నవి వల్లన ముద్రములోక్క బల్గేరియాతీరమందలి వార్నా, బర్గాస్ రేవులలో సేనలు యుద్ధసామగ్రి ఉంచబడినది- సీనాస్ అనుగ్రీసుదీవిలో ౧౦౦౦౦ఇటాలీయసేనలు క్రొత్తగావచ్చిచేరినవి- బల్గేరియాలో అర్ధ డివిజనులసేనలు క్రొత్తగావచ్చిచేరినవి-

జర్మనులు తుర్కీపై ఏకోఒత్తిడిచేసినారట అదినిర్ధారణ తెలియుటలేదు- ఆగస్టు౨౯వ తేదీన బ్రిటిషురాయబారి తుర్కీవిదేశాంగమంత్రితో కలిసి తుర్కీఅధ్యక్షునిమాని మాట్లాడిచెప్పినదాని కి వినుకరుమాటలుచెప్పుటకై పైకితుర్కీఅధ్యక్షునికొకబహుమతినిచ్చుటకని చెప్పుచు జర్మను రాయబారి పేపన్ గారువారిని దర్శించగోరినట్లు ఆగస్టు౨౯వ తేదినాటివార్తలోగలదు-

బ్రిటనులో చిచ్చుబాంబులు

బ్రిటనులో శత్రువులువిమానాలనుండి చిచ్చుబాంబులను వేసినప్పుడు వాటినివెంటనేచల్లార్పుటకై పరిశ్రమలున్నప్రదేశములన్నిటిలోను ౧౮-౬౦ఏండ్లకుమధ్యవయస్సుగల పురుషులనందరిని బలవంతంగా పనిచేయుటకుచేర్చుకొనుచున్నారు- వీరలందరును "ఫైర్ గార్డ్సు"అనుపేరుతో ఒక పెద్దసేనగాఏర్పాటుచేయబడుదురు- ప్రభుత్వమువారు కార్మికసంఘాలతోను, పరిశ్రమలయజమానులతోను. జరుపుచున్న సంభాషణలుపూర్తియైనతర్వాత ఈచిచ్చుబాంబుల కార్యఏర్పాటు మరింతబాగుపడును- ఇప్పటికే ౨,౫లక్షలమంది ఈపనికిరిజిస్టరుచేసికొనబడియున్నారు- అవసరమైనచో ఈసేవయొక్క-అధికారులకు వారానికి ౪౮ గంటలవరకు సేవనిమిత్తము యగలరు- ఈసేవలోనిఎందరికిని ఉక్కుశిరస్త్రాణములు ఉక్కుహస్తత్రాణములు ఉండగలవు-

౫ వ పేజీ చూడుడు

హైద్రాబాదు ఇస్లామీ సామ్రాజ్యము

దాని రక్షణకై నా తుది రక్తంచుక్కల్నిస్తాను

ఛత్తారీ నవాబుగారి శపథము

అలీఘడు విద్యార్థి సంఘమువారు అలీఘడులో ౩౦ ఆగస్టునాడు హైద్రాబాదు ప్రధానమంత్రిగారైన ఛత్తారీ నవాబుగారికి అభినందనపత్రమర్పించిరి. ఆ సందర్భములో వాలీం ఆనునతడు ఇట్లు మాట్లాడెను,

"నవాబుగారు రాజకీయ క్లిష్ట సమస్యల చిక్కులున్న రాష్ట్రానికి వెళ్ళుచున్నారు. ఇప్పటి అంతర్జాతీయ సమస్యలు ఈ చిక్కును ఇంకా ఎక్కువ క్లిష్టముగా చేసివేసినవి. అయినా నవాబుగారి చాకచక్యముపై అలీఘడుకు పూర్తి విశ్వాసమున్నది. నవాబుగారి నియామకము అలీఘడుపై అనుగ్రహముచేయుట అని మేము భావించుచున్నాము"

అందుపై ఛత్తారీ నవాబుగారిట్లు సెలవిచ్చిరి.

"హైదరాబాదు రాజకీయ సమస్యలుచిక్కులతో కూడినవైనచో నేను వాటిని విడదీయ ప్రయత్నింతును.

"నా దృష్టిలో హైద్రాబాదు రాష్ట్రము మాత్రము కాదు.

"అది సామ్రాజ్యము.

"కేవల సామ్రాజ్యమేకాదు అదిఇస్లామీసామ్రాజ్యము.

"దానిని ప్రతి అపాయమునుండి రక్షించుటకు నేను నా తుదిరక్తంచుక్కలనుకూడా ధారపోయుటకు వెనుదీయను".

హిందువులకు న్యాయము ప్రసాదించుడు

శంకరరావు బూర్గాంకర్ గారి ఉపన్యాసము

౨౧ అగస్టుతాదు శంకరరావు బూర్గంకరు గారు హైద్రాబాదు గౌలీగూడా హిందూప్రజామండలిశాఖయొక్క వార్షికోత్సవములో అధ్యక్షతవహించుచు ఉపన్యసించిరి. అందలిముఖ్యవిషయాలనుప్రకటించుచున్నాము.

“మనలో చాలామంది తాము హిందువులమనిచెప్పుకొనుటకు సిగ్గుపడుచున్నారు, ఇప్పుడు ప్రపంచములో ప్రజాప్రభుత్వాలకు అపాయము కలుగుచున్నది మనమీయుద్ధములో ప్రజాప్రభుత్వమునుపోషించుచున్న బ్రిటనుకు సహాయంచేయుచున్నాము, హిందూముస్లింసమస్య ఇంగ్లీషు హిందూస్థానసమస్య సామ్రాజ్య దేశరాజులసమస్య హైద్రాబాదులోనే మొదట పరిష్కారముకావలసియుండును. కాని హైద్రాబాదు ఇప్పట్లో దీనినిపరిష్కరించుటకు చాలినది కాదు, ఇచ్చటిప్రజలు లెక్క జమాలోనివారుకారు, అంతా ప్రభుత్వమువారే తమఇచ్చానుసారంగాచేయుచుందురు, ఇచ్చటకొందరు ధనికవర్గమువారే రాజ్యాన్ని నడుపుచున్నారు. ప్రపంచములో జరిగేమార్పులు మనవారు గమనించుటలేదు మనహైద్రాబాదు “పాకిస్థాను”కు నడుచుచున్నది— అట్టిసందర్భములో హిందువులేమిచేయవలెను. చేతులుపిసుకుకుంటు కోయమూలకోని కాలక్షేపముచేసి కూర్చోవలసిందేనా? అట్లుకాలేదు— హిందువులైగ ముస్లిములు తామే ఎక్కువవస్తు ఇచ్చువారనియు, తమవృద్ధియేరాష్ట్రవృద్ధియనియు, తమప్రభుశక్తియే రాష్ట్రశక్తియనియు గమనించవలెను. హిందువుల తెలివి, రక్తము, సాహసముతోకూడిన దక్కనులో ఆసఫ్‌జాహీవంశము, స్థాపితమైనది, దాన్ని పోషించి అభివృద్ధిమానముగాచేసింది హిందువులే—

హైద్రాబాదులోసత్యాగ్రహముజరిగినతర్వాతపరిస్థితులు చాలామారిపోయినవి. అధికారులు పగతీర్చుకొనబూనినారు. ఈరాష్ట్రములో సాధారణమైనప్రజాధికారాలు కల్పించుటలేదు. ఖాన్గీబళ్లగస్తీ, అఖాడాగస్తీ, విద్యను, శారీరకాభివృద్ధిని విరోధించుచున్నవి— రాష్ట్రహిందువులను బయటిహిందువులనుండి సంబంధంలేకుండాచేయుటకు ప్రయత్నించేయుచున్నారు— కొంతకాలంక్రిందట జగన్నాథబ్యారాదేవాలయములో గౌ॥ఆ ప్రజామంత్రిగారు ఈరాష్ట్రములో సంపూర్ణమతస్వాతంత్ర్యమున్నదనిఅన్నారు— అదిసత్యానికి చాలాదూరంగావుందేమాట— కావలిస్తే అతన్నుచెప్పేదానికి నేను సిద్ధంగాఉన్నాను— భజనలు, ఉత్సవాలు, ఊరేగింపులు, దేవాలయాలు, రిపేరీలు, మున్నగువాటి విషయంలో జరిగేమొరలనుగురించి చాలాచెప్పాలి ఇదు.

సర్కారులోఉండే ప్రతిఅధికారికిని స్తుతి అభినందనపత్రాలు ఇప్పించుకొనుటకు అర్థమైనపని. ఆపనివల్ల ఆవేదన పొందినవారి హృదయబాధశాంతినొందదు. ప్రభుత్వోద్యోగము ఆదాయమార్గముకాదు, అది అధికారమూలము. పన్నిచ్చేప్రతివానికిని దానినిసంపాదించే హక్కున్నది— హిందువులకుకచ్చేరీలలో ఉద్యోగాలుదొరకుటలేదు—

ముసల్మానులీసర్కారీఉద్యోగాల (పెంనాపీలీ)తీసుకున్నారు— హిందువులుఇతరజీవనములలో కూడా అనగా వకీలువృత్తి, వైద్యము, గుత్తాలు, వ్యవసాయం, వడ్డీవ్యాపారం, పరిశ్రమలు. వీనిలో ఆదరణతక్కువైనది—

విద్యలో క్రొత్తమార్పులుచేయుచున్నారు. ప్రాథమికవిద్యను పూర్తిగామాతృభాషలలోనే యిప్పించుచున్నామని ప్రభుత్వమువారుచెప్పుకొన్నారు మాప్రజామండలిబళ్ళకునక్కచేస్తామని కోరగా ఆవిజ్ఞప్తికి ఇట్లు జవాబిచ్చిరి— “ఏప్రజాసంస్థకూడా సర్కారీబళ్ళను నక్కచేయజాలదు” ప్రభుత్వము చెప్పినంతచేస్తున్న దైతేయీఅంక యెందుకు?

కొన్నిఏండ్లక్రిందట ఇందూరు దీవానుగారగు కిశ్నగారు హైద్రాబాదు ప్రాథమిక పాఠశాలలలో మరాటీకిస్థానములేకుండాచేసినారంటే మనవిద్యామంత్రిగారు కిశ్నగారిని రుజువుచేయుమనిరి ముల్కీ—హిందువులదేమాటఅంటే బుజావుచేయుట కెందుకవకాశమియ్యరు!

ఆనుపిల్లలకుకూడా ఉర్దూను నిర్బంధముగాచెప్పించుటను ఉర్దూభాషయే ఏకైకబోధకభాషగా ఏర్పాటుచేయుటను మాదహిందువులపైనను వారిసంస్కృతిపైనను దవాలు వేస్తున్నారన్నమాట. ఈనిర్బంధము మా మాతృభాషలకును మాసంస్కృతికిని మారణఘాతమైయున్నది—

హిందువులకు సభలుచేసుకొనుటకు ఊరేగింపులు చేసుకొనుటకు హిందువులకుఅనుకూలమైనస్థలాలలోకూడ సెలవిచ్చుటలేదు ఎందుకయ్యాఅంటే మతకలహముకాదో పునసే భయుంపుంది సుమా అనిసాధారణంగా ఒకసాకును అడ్డముపెస్తారు— ఒకనెలముందుగానే నోటీసుయిచ్చినను అధికారులు పోలీసుసిబ్బందినిపెట్టుకొనికూడా గుండాలను చెలరేగకుండానిరోధించజాలమంటే, వారుఇంకాఎక్కువ సిబ్బ దినితెప్పించుకోవచ్చును. అవిధంగాచేసి హిందువులకుతమ న్యాయమైనహక్కులను జరుపుకొనుటకు అవకాశమియ్యవలెను ఇంకేమైనాఅంటే తాలూకాదారులు, జిల్లాపోలీసుఅధికారులు ఇంతపెద్దబాధ్యత తీసుకొనుటకునిదంగాలేరనిఈప్రభుత్వంవారుఅంటారు ప్రభుత్వమువారుచెప్పితే వారెట్లునిరరు! వారుచేతకానివారైతే వారిలీసిపరవేయవలెను.

బయటినుండి ముస్లింలీగులోని సభ్యులనుగాష్ట్రములోనిహిందువుల ఆతిగతులను విచారించుకొనుటకై మంత్రులనుగానియామకం చేయుము

సోమవంశ క్షత్రియ సంఘము

ఈశ్రావణశు౫ హైద్రాబాదు కిషన్‌గంజ్‌లోని బాలేదకృష్ణయ్య గారిగృహములో హైజాం ప్రాంతమునసుగంధిఅనియు ఇతరిఅనియు—గొడుబనియా—వానినియు పారాయివారనియు పిలవబడుచున్న సోమవంశక్షత్రియుల సమావేశము జరిగి ఈక్రిందిరీతిగా తాత్కాలిక కార్యనిర్వాహకసభ్యుల యెన్నికలు జరిగెను

అధ్యక్షులు బాలేరావుచౌధరి రాంచందర్ (నానకురాంగూడ గారు)

ఉపాధ్యక్షులు ఉర్కుటెవీర్ణ(బాముపల్లి గారు) కార్యదర్శి— గాలేరావునర్సింహులు(వనంపల్లిగారు సహాయకార్యదర్శి—బాలేరావువిఠోభవడ్లపల్లి గారు కోశాధికారి—లోకపురెనర్సయ్య(డాయెర గారు (రా)మంది కార్యనిర్వాహకసభ్యు లెన్నుకొనబడిరి.

జాతియందు ఐకమత్యము కలిగించుటయు సాంఘికనైతిక—ఆర్థికాభివృద్ధులకై కృషిచేయుటయు ముఖ్యముగా బాలబాలికల విద్యగురించియు వయోజనవిద్యగురించియు మంచి అభివృద్ధికలుగుటకు తగుతీరిప్రయత్నించుటయు సమావేశముఖ్యోద్దేశ్యములైయున్నవి ఇట్లు

బాలేరావునర్సింహులు కార్యదర్శి.

న్నారు, జిన్నాగారివంటి బయటినాయకులతో ప్రభుత్వంవారు ఆలోచనలుచేస్తారు. కానిహిందువులసభలలో బయటిహిందువులను మాట్లాడనియ్యరు. ఉస్మానియవిద్యాపీఠముపై కోట్లకొలది ద్రవ్యము వ్యయముచేసికూడా మనప్రభుత్వమువారు బయటినుండి ముస్లిములనుపిలిపించి ఉద్యోగాలిచ్చుచున్నారు—

హిందువులుకోరేదేమనగా తక్షణమేవారికిపౌరస్వత్వములను ఇయ్యవలెను— సంస్కరణములనియ్యవలెను, అన్నిశాఖలలో ఉద్యోగాలియ్యవలెను—జనులమాతృభాషలగు తెలుగు మరాటీకన్నడములను అణచివేసేపద్ధతిని వదలుకోవలెను— హిందుముస్లిం అల్లరులలోని ఖైదీలను వదలవలెను. అఖాడాఖానాను రద్దుకావలెను. మతశాఖలో హిందు అసంబంధమగు శాఖనుహిందువులఆధీనములో ఉంచవలెను—

(దక్కన్ క్రానికల్ నుండి)

అనావృష్టిబాధలు

అనావృష్టివల్ల రైతులకును, పశువులకును కలుగుచున్న బాధలనుగురించి ఇంకను లేఖలువచ్చుచునేయున్నవి

మధిరతాలూకాలో వేసిన పునాసపైరులగు వేరుసెనగ, సజ్జ, పెసరపైరులు ఎండిపోయినవి పశువులకుమేతలేక పశువులకుత్రాగుటకునీళ్లు బావులలో గాని, వదులలో గాని లభించుటలేదు— కూలీలకుపనులుదొరకుటలేదు. అకటిబాధలుపడుచున్నవారలు కొన్నికొన్నిగ్రామములలో దోపిళ్ళుచేయుచున్నారు. ధాన్యములకుధరలుహెచ్చుటయు, సాహుకారులు అధికలాభాలఆశతో ధాన్యమును వెంటవెంటఅమ్మకని చేసికొని ధరలనింకను పెంచుటయు జరుగుచున్నది, కాబట్టి మధిరతాలూకా ఆంధ్రజనసంఘప్రచారకుడగు వట్టికొండ నాగేశ్వరరావు గారు అనావృష్టిబాధితులకు సహకారపరపతి సంస్థలనుండి అప్పులిప్పించవలెననియు, పునాసకిస్తులు మాఫీగావించవలయుననియు, ఒరాయిందాయించిన ౧౩౫౦సం॥పు శిస్తులను రద్దుచేయవలెననియు, వ్యవసాయశాఖవారు పశువులమేతకు దొరకేకోట్లనుండి తెప్పించి యివ్వవలెననియు, సహకార పరపతిసంస్థలు ధాన్యపుకొట్టులనువెట్టవలెననియు, కూలీలకు పనుకల్పించవలెననియు సూచించినారు—

నిజామాబాదుజిల్లాలోని ఆర్మూరుతాలూకాలో కమ్మర్‌పల్లినుండి ఒకలేఖవచ్చినది— అక్కడచెరువులోనీరులేక చాలభూములుపడావడుచున్నవి— సేద్యమైనభూములలో పైరుల ఎండిపోవుచున్నవి— రైతులకు ఒకపూట ఉపవాసము పశువులకు గడ్డిసరిగాలభించుటలేదు— ౧౩౫౦ ఫసలుపు లో ప్రభుత్వమువారు తలపెట్టియుండిన కమ్మర్‌పల్లి యిందలోవాయికోడ్డు ఇప్పుడుఖాయముచేయించి కూలిపనులుచూపించుట రైతులకు అక్కరకురాగలదని విలేఖకుడు సూచించినాడు—

౫౦ ప్రతులుమాత్రమే వున్నవి.

తెలుగు పల్లె

వెల రెండణాలు
పోస్టేజి అణా.

వి. పి. పంపబడదు.

చిరునామా:— ‘ఆంధ్రకేసరి’ గ్రంథమాల సుల్తాన్ బజారు హైద్రాబాద-దక్కన్

పంచోలి ఆర్టు పిక్చర్సు

ఖజాన్చి

12 వ వారము

నటీనటులు: యిస్మాయిల్, రమోలా, మనోరమ, దుర్గా, జానకీదాస్ మొదలగు ప్రముఖులునటించిన పంచోలివారిచిత్రము. ఇందలిగానాలు, కడుపుబ్బనవ్వించుహాస్యము, ప్రకృతిదృశ్యాలు, అతిఆకర్షణీయమైనవి. మీరుఈఅవకాశమును పోగొట్టుకోని నిరాశచెందక అందరుజెంటనేచూడండి. ఆనందించండి. ఒకమారుచూస్తే మరలచూడవలెననిపించు చిత్రరాజము.

నిషాత్ సినిమా

(పూర్వపు సెంట్రలు)

హైదరాబాదు బజారు ధరలు

తేది ౨౯-౧౧-౫౦ ఫ.

పల్లా ౧కి ౧౨౦ సేర్లతూకము ధరలన్నీ హాలీలే.

దినుసులు	పల్లా ౧కి ధర రూ	అ	పై
కిచిడిసాంబర్లు	౨౫ నుండి ౨౪		
సంబర్లు	౨౪	౦	౦
ఢిల్లీబోగాలు	౨౨	౮	౦
రాంసాగర్లు తెల్ల	౨౧	౦	౦
సాన్రకాం	౨౦	౦	౦
,,	౨౩	౦	౦
కర్నూటి	౨౧	౦	౦
,,	౨౨	౦	౦
గోవామణి	౨౦ నుండి ౨౦		
బుడుములు	౧౩, ౧౬	౦	౦
దేశావరి	౧౮, ౧౩	౦	౦
గోధుమలు			
సర్బతి	౨౨	౮	౦
బన్సీ	౨౧	౦	౦
అమ్మకీ	౨౦	౮	౦
పోటియా	౨౬	౦	౦
ఎర్రగోధుమలు	౧౮	౧౦	౦
జొన్నలు			
తెల్ల జొన్నలు	౧౨ నుండి ౧౮		
పచ్చజొన్నలు	౧౧। ౧౧	౦	
కుడికట్టు జొన్నలు	౧౦౪	౧౧	౦
శెనగలు	౬౮	౪	
కందులు రెయిదవి	౧౧	౨	[illegible]
మినుములు	౧౪	౮	౦
అంతలు	౧౪	౪	౦
సజ్జలు	౧౧	౪	౦
పప్పులు			
పెసర పప్పు	౨౩		
కంది ,,	౧౩, ౧౮		
సిరిసెనగ ,,	౨౧, ౨౧		
లంక ,,	౧౩		
మినప ,,	౨౨	౮	౦
పెసర ,,	౨౨	౦	౦
బెల్లము	౧౩౪ నుండి ౧౬		
ఉప్పు	౧౨, ౧౧	౮	౦
ఉల్లిగడ్డ	౧౬ నుండి ౧౫		
వరుగు మంచిది	౩౦ నుండి ౨		
చక్కెర మణుము [౪౦ సేర్లు]			
జావా ,, ,,	౧౪	౦	౦
బొంబాయి ,, ,,	౧౩	౧౪	౦
మద్రాసు ,, ,,	౧౩	౧౫	౦
నిజామాబాదు ,, ,,	౧౩	౧౨	౦
ఎర్రచక్కెర ,, పల్లా	౧౩, నుండి ౧౫		
దర్జచక్కెర ,, ౪౦ సేర్లు	౧౨	౦	
ఎల్లిగడ్డ మణుము ౧౨ సే.	౪	౧౨	౦
అల్లం ,, ,,	౪	౧	
మణుము ౧౨ సే.			
కొబ్బెరనూనె ,,	౪		
కుసుమనూనె ,,	౫		
నువ్వులనూనె ,,	౪		
వేరుసెనగనూనె ,,	౩		
కిరోసిన్ (గ్యాస్) ,, డబ్బా ౧కి	౪		
నెయ్యి మణుము ౪౦ సేర్లు			
విదరు నెయ్యి ,,	౪౮	౦	౦
తెలంగాణా ,,	౪[illegible]	౦	౦
వనస్పతి డబ్బా ౧కి	[illegible]	౦	
బంగారు తులా ౧కి	[illegible]	౦	
వెండి ౧౦౦ తు			
,, తు ౧కి			
సవరన్ ౧కికల్దారు రూపాయి			
మారకం			
హాలీకి కల్దార్లు			
కల్దారుకు హాలీలు	౧౬		
అముదాలు బస్తా	౧౯		
వేరుసెనగ ,,	౫		
బుడ్లలు పల్లా ౧కి	౮		
పప్పు ,,	౧౨		౦

గమనిక:— ధరలు మీరెవంతవరకు సరియైనవిగా చెంపుము. ఆయినను మీకైన ధర దానికి పత్రికవారు బాధ్యులుకారు

వ్యాస్ గారి ము

సావిత్రీనాటకము

శ్రీ శ్రీ గద్వాల మహారాణీ బహద్దరు గారి యాజమాన్యమున పరోపకారిణీ బాలికాపాఠశాల బాలికలచే 6-4.1941 తేదీన ప్రదర్శింపబడినది.

పాఠశాలాధికారులు నాటక ప్రదర్శనమునకు సికింద్రాబాదు హైదరాబాదుల రాజాధికారులను, శ్రీ గద్వాలమహారాణీ బహద్దరుగారును శ్రీ వృద్ధి నాటకమును జయప్రదముగా ప్రదర్శింపజేసినందులకు వారికి యిదే అభినందనములు.

కె. రంగాచారి

కలరా ఉపద్రవము

(ఓ. వి.)

కొడెపల్లి, ... ఈ గ్రామములో కలరా ఉపద్రవము వ్యాపించియున్నది. ... ఈ ఉపద్రవమువలన చనిపోయినారు.

సదాశివపేట

[విలేఖరి]

జంతుబలి

మొన్న నే యల్లమ్మ పేరట జంతుబలిజరిగినది. శ్రీ దుర్గమ్మ జాతరకై చందాలువసూలుచేయబడుచున్నవి. అంకుజంతుబలిజరుగుటకు మేముచందా ఇనియ్యమనివారికై చాకలి, మంగలి మొదలగు పనివారలు తమకేమపనులు చేయకుండను కత్తులుతేవ నిర్తుటకై ప్రయత్నములుజరుగుచున్నట్లు తెలియుచున్నది. ఆతరతా ప్రచారకసండలివారీసమ ... ప్రచారము చేయుటసముచితము

దయానందీయులు

ఇచటిదయానందీయులు "పారాశర్ పోలు ప్రకాశ్" మున్నగుగ్రంథములు తెప్పించి, సనాతనధార్మికుల ఆచారములనేగాక శ్రీరామకృష్ణాదులనుగురించి యవకతవకప్రసంగములుచేయుచున్నారు, అమాయకులును, అనుభవములేనట్టియు యువకులకు వికటబోధలచేసివారికిని, వారిపెద్దలకును అంతఃకలహములు కలిగించుచున్నారు. సనాతన ఆర్యమత అపార్థములు కల్పించువార్తలను దయానందీయులు ప్రకటించుచున్నారు.

ఆర్యసమాజ వ్యవస్థాపకులగు దయానందుల వారి అభిమతమునకు విరుద్ధముగపనులు సమాజములో జరుపు ప్రయత్నములుజరుగుచున్నవి.

కేతేపల్లి-నీటికరువు

ఈగ్రామం నాగర్ కర్నూలు తాలూకాలో చేరినది. ఈగ్రామములో ఒక్కటైనను మంచిబావిలేదు. అన్నియు పూడిపోయియున్నవి. కాని గ్రామమునకు ఉత్తరమున ఎడమవైపున ఒకబావి పాడుపడ్డకొలను ... పూర్తిగా బండపైకలదు. దీనికిపూర్తిగా ఆధారమున ఒక చిన్న చెలమకలదు. ఈచెలమ సుమారు ౧౦౦౦జనులకు ఆధారమున్నది ... కొన్ని దినములకు పూర్తిగానీరులభించుట అసంభవము.

దీ ౧-౧౧-౧౯౪౦ న నాగర్ కర్నూలు తహశీలుదారు తశాదిరూపాయలు ఇచ్చుటకు వాగ్దానమిచ్చియుండెను, ఈగ్రామము మార్గమునకు సుమారు ౩ మైళ్ళదూరమునకలదు. నీరు తెలుపు మారురవ్వహొటెక్కలు ... ఆరూపాయలు దీనిపూడిక తీయుటకైనను సరిపోవు.

కావున దయార్ద్రహృదయులగుప్రభువులు నీరుకై మంచినీటి బావిని కట్టించుటకు దానము చేయగలందులకు ప్రార్థించుచున్నాము.

ఇట్లు

కేతేపల్లి వాసులు.

(మొత్తము ... గ్రామ జనులు ... (తెలి మద్రలు గలవు)

హైదరాబాదు కరెన్సీనోట్ల నివేదిక

౧౩౫౦ ఫసలీలో హైదరాబాదు ప్రభుత్వమువారు జారీచేసిన కాగితపురూపాయలనోట్లు లెక్కలనివేదికను ప్రకటించినారు.

ప్రభుత్వమువారినోట్లను మంచిరవాణా కలిగినది. ఆరంభమునుండి ... కోట్ల రూపాయలకు ... నోట్లు జారీచేయబడినవి. ఇంతవరకు ... కోట్లరూపాయల నోట్లు ప్రచారములోనున్నవి. ఈనోట్లకు ... యుద్ధములాలన జనులు నోట్లకుబదులు ... నోట్లనుండి ... లక్షలకు మాత్రమే ... జనులలో చాలాప్రచారములో ఉన్నవి.

చర్మబాధల కన్నిటికి
లెమ్యూర్ తైలము

ఎండుకగ, చిడుము, ఎముగుజ్జి, మొటిమలు దురద, చుండు, గడ్డలు మొదలైన చర్మవ్యాధులన్నిటికి లెమ్యూర్ ఆయింటుమెంటు పనిచేయుచున్నది. ... ఒకసారి ఉపయోగించిన ... అనుభవము మీకు తెలియగలదు. ... ధర 1/4 ... రూపాయలు ...

స్టాకిస్టు: మహమ్మద్ అబ్దుల్ రజాక్ అండుకో ... హైదరాబాదు, ... సికింద్రాబాదు ... లభించును.

బందోబస్తు కష్టాలు

(ఆదిలాబాదుజిల్లా సిరిపూరుతాలూకా)

మాతాలూకాలోని గ్రామాలు సన్ ౧౩౩౧ ఫసలీలో (సర్వే) బందోబస్తుకాబడి సన్ ౧౩౪౫, ౧౩౪౬ ఫసలీలలో సువారణిచేసినట్లు పర్చాలు యిచ్చి ఆప్రకారం సన్ ౧౩౪౫, ౧౩౪౬ ఫసలీలకు లెక్కలుఆసములలో పెట్టి పటువారీలచేత లెక్కలువ్రాయించి, సర్కారీరకం వసూలుచేయుచున్నారు.

యీలాగుచేయడంవల్ల చాలామందిపట్టాదార్లకు సర్కారుకుయిచ్చేరకం కమ్తీజాస్తీలు కాబడియున్నవి. యిందువల్లజాస్తీగాచెల్లించు పట్టాదారుడునష్టపడి అప్పులపాలైపోతున్నాడు, తక్కువచెల్లించుపట్టాదారుడు చాలాకాలమునుంచి తానుసర్కారుకు రకంచెల్లించుచుండిన భూమిలోనిహక్కును పోగొట్టుకొన్నవాడై నష్టమును పొందుచున్నాడు. యిదిరెండువిధములాకరులకు నష్టముగనున్నది.

యీనష్టముగుటకు కారణమేమనగా వకరిపేర పట్టాయున్న భూమి మరొకరికబుజ్జాలో నుండుట సరిగానీటిసప్లయిలేనిభూమి తరిలోయుంచుట ఎన్నో సంవత్సరములుగా తనకబ్జాలోనున్న భూమి పోరంబోకు, చరాయి, గావుఠాణ యీవగైరాలుగా నకాలులోయుండుట, భూమి సరిగా పరీక్షింపక, పైమాయిషీకివున్న లెక్కలు ధారాలకన్న కారణంలేకుండా బందోబస్తుధారాలు యెక్కువచేయుట యీలాంటిపొరబాట్లవల్ల నష్టముగుటకటి, మరొకటేమంటే యిటువంటి పొరబాట్లువున్నవని తహశీలుసాబుగారికి, తాలూక్దారుసాబు గారికి చెప్పుకుంటేబందోబస్తువారుచేసినదానికిమేముచేయలేమని చెప్పను. కావునితీయుంటే మురాజుకోలేరామకు అని జవాబిస్తారు, విధిలేనినమయములో మురాఫాచేస్తే భక్తులపాలు అయి నష్టమునుపొందుచుండుటకొకటి. యీవిధముగా రెండువిధములా రైతుకేనష్టమగుచున్నది.

ఇకపట్టాదార్లస్థితియో నూటికి౫మంది వి ద్యావిహీనులు, మిగతవారిలో ఒకరుపట్వారీ గారు, తహశీలుదారుగారు ... పట్టాదార్లు ... యివుండుట ... ఉపకారము ...

ప్రభువులు ఒకవిషయమును విచారించేయవలెను. ప్రతిసంవత్సరం తిరునెలాఖరుకు జమాబందిచేయుచున్నారుకదా యీసంవ్రెండు నెలలకే గ్రామము మొత్తం మాలుగుజారీ (ల్యాండురివిన్యూ) యెంత యీకమ్తీజాస్తీలుఅగుచున్నవి. యిందునిమిత్తమే ప్రతిపాలుకు తాలూకుదారుసాబుగారు జమాబంది అన గ్రామలెక్కలుతనిఖీచేయించి కమ్తీజాస్తీలుచేయుచున్నారు. యిదియిట్లుండగా:— సన్ ౧౩౩౧ ఫసలీలోని బందోబస్తులెక్కప్రకారం సన్ ౧౩౪౫, ౧౩౪౬ ఫసలీలకు లెక్కలుఆసములలో పెట్టితే యీమధ్యగడచిన ౧౧సంవత్సరములలో యెంత? ఇందుకునిదర్శనం మాల్ప్రకారం సన్ ౧౩౪౫ ఫసలీ మాల్గుజారీరకం యెంతవున్నది. సన్ ౧౩౪౬ ఫసలీకి మాల్గుజారీరకంయెంతవున్నది, పరీక్షించినబోధపడును. యీజాస్తీరకంప్రతిపట్టాదారుయొక్క ఖుక్తములోవున్న భూములదేఖా, లేకపైనచెప్పుకొన్నబందోబస్తు పొరబాట్లువల్లకలిగినబాపతా అని విషయమును సర్కారువారే ఒక స్పెషల్ సెటిల్మెంటుస్టాఫ్ నుపెట్టి బందోబస్తునకలు లెక్కలప్రకారం యిప్పటిప్రతిసెంబరు తనిఖీచేయించి భూమియిప్పటిస్థితి ప్రకారం పేరునకలు ధారావగైరాలు లెక్కలుసవరించి ఆప్రకారం (ల్యాండురివిన్యూ) మాల్గుజారీలేరాపుస్తేని పటువారీలచేత లెక్కలుతయారుచేయించిన పట్టాదార్లకెంతయో ఉపకారమొనరించినట్లగును.

యీప్రకారంచేయనిచో పట్టాదార్లుఢాలా నష్టకష్టములపాలు అవుచున్నారని తెలుపుకొనుచున్నాను.

ఏ. వాసుదేవరావు

సిరిపూరుతాలూకా పారిడిగ్రామం

2 సెంబరు ౧౩౫౦ ఫసలీ.

గ్రంథముల దానము

మహబూబునగరము, ... గ్రంథములను ... ఆర్యసమాజమందిరమున ... ఆర్యసమాజ వ్యవస్థాపకులైన ... గ్రంథములు దానము ... వారికి ధన్యవాదములు.

గోలకొండపత్రిక

వృషనామ సం॥ర భాద్రపద శు॥౹౹౪

గురువారము

మన వ్యవసాయము

౧

మన రాష్ట్రములోని, వ్యవసాయమును గురించి మనప్రభుత్వమువారును బయటనుండి అప్పుడప్పుడు వచ్చిపోవుపట్టి గొప్పవ్యక్తులును చర్చించియున్నారు. మన ప్రభుత్వమువారు కొన్ని యేండ్లక్రిందట అనగా కాలి క్యునారు వ్యాపారవరిశ్రమల అధికారిగా నుండినకాలములో రాష్ట్రములో ఆర్థిక విచారణచేయించి ఉద్గ్రంథాలను ప్రకటించియుండిరి. తర్వాత భరూచాగారి ద్వారా రైతుల ఋణగ్రస్తతను గురించి విచారించి నివేదికను ప్రకటింపజేసిరి. అయిదేండ్లకొకమారు ఆర్థిక వ్యాపారము సంబంధమగు అంకెలను ఇచ్చుచు వివు లగు గ్రంథాలను ప్రభుత్వమువారు ప్రకటించుచున్నారు. రైతులు చాలా చెడిపోవుచున్నారని ప్రభుత్వమువారి మనసునకు తోచినది. అందుచేత గ్రామపునర్నిర్మాణ కార్యాలను ప్రత్యేకముగా ప్రారంభించిరి. ఇప్పుడు సుమారు ౧౦౦౦ గ్రామాలలో ఆదర్శపద్ధతిపై గ్రామాభివృద్ధి కార్యాలు చేయబడుచున్నవని నివేదికల వలన తెలియవచ్చుచున్నది. అంతేకాక వృత్తివిద్యకు ప్రత్యేక ప్రాధాన్యమిచ్చుచున్నారు నిరుద్యోగమునుతొలగించుటకై శోధనలు చేయుచున్నారు. రైతులు షావుకారుల చేతుల లోపడి నలిగిపోకుండా ప్రభుత్వమువారు చాలా శాసనాలుచేసినారు. భూపరాధీన శాసనం, ఋణపరిష్కారనియమములు, అతివృద్ధినిరోధక శాసనము, భాగేలావి నియమాలు, భూమిగిరవు బెంకు శాసనము ఇట్టివెన్నియో చేసినారు. పంటలు దరిద్రకాలాలే వరుసగా సంప్రాప్తమగుచుండుటచేత ప్రభుత్వమువా రనుగ్రహించి మాఫీలు, పన్నుల ఆపుదలలు తక్కావీలు, ప్రసాదించినారు. వీటిని ఎంత ప్రశంసించినను లోపములేదు-అయితేవీటి వలన రైతు ఎంతవరకు లాభముపొందినాడు? ఇంతవరకుచేసిన శాసనాలుచాలునా? ఇంకేవిధమైన పద్ధతుల అవలంబించిన రైతులకు లాభకారిగా ఉండును? అనువిషయాలను గురించి ఇప్పుడు కొద్దిగా విచారింతము.

మనరాష్ట్రములో తెలంగానా మరట్వాడా అను విభాగాలున్నవి. అది భూగుణమునుబట్టిచేసిన విభజనయనియందురు. తెలంగానాలో చెలకలు (అనగా ఇసుక పొలాలు) తరీసేద్యము వర్తించుచున్నది- మరాట్వాడాలో విశేషముగా రేగడి భూములందు ఖుష్కీపంటలు వర్తించుచున్నవి. తెలంగానా రైతులకు భూములనుండి లాభములేదు. మరాట్వాడా రైతులకు కాలాలు బాగా జరువుచూవచ్చిన లాభముండును. తెలంగానా చెలికలు ఎందుకునుపనికిరానివి. అందు వాగులు, వంపులు గుండ్లు, ఇసుక, నిక్షేపము. గడ్డిఅలము పూటపూట కొకరంగుతో వానపడకోలది పెరుగుచుండును- పంటకన్నగడ్డియే యెక్కువ. ఈ తరీభూముల సిస్తుఅన్ననో అంతకన్న అధ్వాన్నమైన సేద్యము ప్రపంచములో మరేదేశములోనైనను ఉన్నదో మరి లేదో? బావులక్రింద మోటకొట్టే భూములనుండి ఆదాయమన్న మాటకూడా ఉన్నదాఅని సంశయముకలుగును. పాత బావులక్రిందనైతే సందేహము లేకుండా నష్టమేకలుగుచున్నది. ఆపన్నులను రైతులిచ్చుకోజాలరు. కొత్త బావులకు ఏవిధంగా తక్కువచేయబడినపన్నేమిగిలేలాభముగా ఉండును- ఇక చెరువులక్రింద సేద్యమో అదియింతో అంతో చేసినకష్టానికిసరిపోవు ఫలితమునిచ్చును. కానిమన బందోబస్తు విధానమువలన రైతులు దానినుండికూడా లాభము పొందజాలకున్నారు- ఎందుకంటే బందోబస్తులోని చిక్కు నియమాలవల్ల రైతు పటేలు పట్వారీలనుండి మొదలుకొని పైవెవిన్యూ (మాల్) అధికారులందరికిని ఒక విధముగా బానిసగాఉండును. అందులో ముఖ్యముగా గిర్దావర్లసంగతి చెప్పవలసినపనిలేదు. బందోబస్తు నియమావళిలోని "కారణములేక బీడుపెట్టుట" (బిలావజ్హపడావా,) కమీ ఎక్సాలా (ఓః వంవత్సరపు తగ్గింపు) తైబంది (సీటి నిర్ణయము) జరియాఘమ్మరకా (నంయుక్తాధారము) ఆయకట్టులోపల ఆయకట్టు వెలుపల, వర్షమానములపట్టీలు(శారిక్ తఖ్తాలు) ఇట్టివెన్నియైనను రైతువెంటబడి బాధించును. అధికారుల "ఫరా" (నిర్ణయాలు) ఒక్కొక్కప్పుడు రైతులకు కష్టముకలిగించును. వాటిపై మురాఫాలుచేసుకొనుటతో ఎంతయో ప్రయాస, నష్టము, కాలహరణము, వకీళ్ళ ఆశ్రయము, సేగేదార్లకు (గుమస్తాలకు) సలాములు, ప్రవాసము, ఇట్టికితులు చదువురాని బీదరైతు పాలిట పడును. ఈవిషయాలనంతియు చెప్పబూనుకొనిన అదొక "గొల్లవేషముకథ" అంతటిదిగా పెరిగిపోవును.

తెలంగానారైతు సాధారణముగా అప్పులపాలై పోయినాడు. ఈబాధనుతగ్గించుటకై ఋణపరిష్కార సంఘాలు ప్రభుత్వమువారేర్పాటు చేసినారు. నిజమేకాని పాతఅప్పులికను పాతిక కూడా పరిష్కారముకాలేదు. రైతులకు కొత్త అప్పులుదొరకవు. వ్యవసాయములోగిట్టుబాటులేకపోయెను. రైతులు "ఉద్దర" ఇచ్చువారి చేతులలోపడిపోవుచున్నట్లు కనబడుచున్నది- విదేశీయులు అనగా రాష్ట్రాంతరులైన మార్వాడీ పఠాను, అరబ్బు, బెలూచీవారినుండి చిల్లర అప్పులెక్కువగుచున్నట్లు చాలా వార్తలువచ్చుచున్నవి. దీనికి నిరోధముండినట్లు కానరాదు. ఈ విదేశీవడీ వ్యాపారము ఇక్లీ[illegible] సికి ఆర్థికముగా చా[illegible] మనరాష్ట్రమునందలి[illegible] తరము చేరుచుండును[illegible]

మన తెలంగానా[illegible] సాయము ఇంకనువృద్ధి[illegible] లు బోధకాలేదు. వారి[illegible] రుకూడా తక్కువగానే [illegible] రు. కేవలము ప్రభుత్వ[illegible] బోధకై ఆధారపడుటకు[illegible] నాయకులు రాజకీయ వివ[illegible] లలో ఒకవిధముగా శ్రద్ధ[illegible] న్నారు. అంతకన్నవించిన[illegible] తులవిషయమై వహించుట [illegible] రైతులయిబ్బందులను గురించి[illegible] ధమహాసభ ఏటేటతీర్మానాల[illegible] చేయుచున్నది. కాని మనవా[illegible] గ్రామసులుకారు వారువ్యవసా[illegible] లునుకారు. వారు మన వ్యవసా[illegible] కసమస్యలను జీర్ణించుకొనలేదు. వరంగల్ జిల్లావంటి సరిహద్దు జిల్లాల[illegible] బ్రిటిషిండియా రైతులెందరో భూము[illegible] కొని వ్యవసాయము సాగించినారు. వరంగల్ జిల్లాలో ఈ ౨౫ ఏండ్లలో కొన్నిలక్షలమంది బ్రిటిషిండియానుండి వచ్చి నిలిచిపోయినారు. మన రైతులు తమ భూములను వారివశమెందుకుచేసిరి? అని ఆలోచించినచో మనవారికి సేద్యము బాగారాక, సేద్యపు పరికరాలువని కిరానివై యుండుటచేత, తుదకు గొర్రుతో విత్తనము వేయుటకు మారుగా చాలా ప్రాంతాలలో విత్తనాలుచల్లుట లేక కూలీలచే ఒక్కొక్కవిత్తనమును వెదపెట్టించుట, ఎరువుల ఉపయోగమేమియు తెలియకపోవుట, ఇట్టివెన్నియో కారణాలవల్ల రైతులాభమును పొందలేక తనభూములను పరులపాలు చేసినాడు.

సొంతభూముల సిస్తుచేయువారు తక్కువ కౌలుదార్లు ఎక్కువగుట చేతను భూములు నిస్సారమగుచున్నవి. జాగీర్లలోని పన్నులుచాలా ఎక్కువ. బాధలెక్కువ. బందోబస్తుకాని జాగీర్లు ఈ ౧౩౫౦ ఫసలీలోకూడా చాలాకలవు.

అయితే యిట్టిపరిస్థితులలో రైతులు తమభూములనుండి లాభమునేమియు పొందుటలేదా అనిన ధనికులు, దొరలు, పటేలుపట్వారీలు మున్నగు బలవంతులువడ్డీ, నాగులు, పెచ్చు, ఇచ్చి అగ్గువకూలీలతో పనులుచేయించుకొని లాభాలుపొందుచున్నారననలెను. తక్కినవారికంతగా లాభములేదు. ఏదోవిధముగా కష్టజీవనము చేయుచున్నారు. ఇట్టి కష్టాలనుండి రైతు నుద్ధరించుటకు ఏమేమి చేయవలసి యుండునో ఇప్పటికే యీచర్చచాలా పెరిగినందున ముందుసంచికలో చర్చింతుము.

హైదరీగారికన్నీరు

సర్-అ-హైదరీగారు తాము వెళ్లిపోవు నాడు మ-ఫ-శ-నిజాం ప్రభువుగారి సెలవు తీసుకొనుటకై వెళ్లగా శ్రీప్రభువుగారు ౧౦కి పూలహారం వేసి ఒక ప్రశాంతభావాన్ని ప్రకటించి అప్పుడు వారి సేవను వదలుకొనుచున్నందులకు సర్ హైదరీగారికి దుఃఖమువచ్చి కన్నీరుకార్చిరట.

సికింద్రాబాదులో క్షయాలయము

క్షయరోగుల చికిత్సవిషయములో శ్రీ ॥ రెసిడెంటు బహద్దరుగారిట్లుపలికిరి, ఇంతవరకు చికిత్సాలయము ఒక కిరాయఇంట్లో ఉండింది ఇప్పుడు సొంతభవనాన్ని కట్టదలచినాము. ఒక్సీఫాల్ పేట దగ్గర తగినస్థలమునిర్ణయించినాము ప్లానులు సిద్ధమైనవి. ఆభూమి ౧౬౩౫ ఎ॥ గజాలది ౨౫౦౦౦ రూ॥ ఒకలక్ష కట్టబడును-

---

... నవాబుగారి ... ఉపన్యాసము

[illegible]

గ్రామాభివృద్ధి

హైదరాబాదు ... [illegible]

బాబెహాదూర్ ... కు క్రొత్త సదరె ఆజం

(ప్రధానమంత్రిగారి విషయమై మ ఘ వ నిజాం ప్రభువుగారు ... మహారాజావారు సుశిలకర్మ... లో ఈవిధముగా ... వ్రాసినారు-

నిన్నటిదినము ఛత్తారీనవాబుసాహెబు అలీగఢ్‌నుంచి యిచ్చటికివచ్చి తన యుద్యోగపు కార్యములను చేతబూనినను సంగతిని మేము సంతోషముతో తెలిసికొంటిమి. మేముచేసిన ఈ ఎన్నిక (ఏర్పాటు) దేశీయులదృష్టిలో సమయోచితముగ ఉపయోగకారి యనిపించగలదని మేము ఆశించుచున్నాము. ఏలయనగా, పైనచెప్పిన వీరు సద్వర్తనము కలవారేకాక, సుగుణములు కలవారు కూడఅయి యున్నారు- మేము అతనిని బాగుగా నెరుగుదుము, మరియు అతను భక్తితో సేవాకార్యముల నిర్వర్తించునని మాకు నమ్మకముకలదు- దేశము యొక్క క్షేమలాభమునకై మంచిఫలితములతో ఎట్టిదనేమి, క్రొత్తయుగము ఆరంభమైనది-

కనుక ఇది శుభసూచకము !!

... ౧౫౩౦ ... సంస్థాపనలు ... విద్యాసమాజములో అంటరానితనము గా ... నిర్మూలించుటకై ఈసంఘము ప్రతిజ్ఞచేసినది- ఈసంఘ సంస్థాపనఅయిన ౪ ఏండ్లలో ౧౩౦ పాఠశాలలు స్థాపింపబడెను-హిందూస్థానమంతటను హరిజనులు అభివృద్ధికై పాటుపడినారు-దీనికై సుమారు ౩ లక్షలు వ్యయముచేసినారు-ఇప్పుడు హరిజనులలో కాలేజీలలోకూడా ... చదువువారును డాక్టర్లును ఇంజనీయర్లును సిద్ధమైనారు.

ధక్కర్ గారు విద్యామంత్రిగారగు నవాబ్ మెహదీయార్ జంగ్ గారితో కలిసి హరిజనవిద్యాభివృద్ధినిగురించి తమఅభిప్రాయములను తెలిపిరి- తర్వాత హైదరాబాదు హరిజనసేవక సంఘము యొక్క అధ్యక్షులైన రాజా వెంకటరామారెడ్డి బహద్దరుగారితో కలిసిరి-

---

ఉద్యోగుల విషయాలు

సర్ అక్బర్ హైదరీగారు ౨౮ సెప్టెంబరున హైదరాబాదునుండి వెళ్లిపోయిరి-వారిని సాగనంపుటకు స్టేషనుకు సుమారు ౩౦౦౦మందివెళ్లిరి.

... ఆక్బర్ హైదరీగారి యుద్యోగకాలము మరొక సంవత్సరం పొడిగించినారు-

మహబూబునగరు కాలెక్టరుగారికి ప్రత్యేకసెలవు రెండునెలలకుగాను ౨౫ తారీఖునుండి ౪౫ దినాలవరకు అంగీకరించినారు. వారిస్థానములో మరి మఖ్దూం హెచ్.సి యస్. గారు పని చేయుదురు.

హైదరాబాదుబల్దియా ఉపాధ్యక్షుని ఎన్నిక ౧౩ తారీఖున జరుగును.

ఇండియా బర్మాలకు రెంటికిని అవమానకరము

ఇండియా, బర్మా ప్రభుత్వాల ఒడంబడికనుగూర్చి మహాత్ముని అభిప్రాయము

గాంధిమహాత్ముడు ఇండియా బర్మా ప్రభుత్వాలుచేసుకున్న వలస ఒడంబడికనుగూర్చి ఒక ప్రకటనచేసిరి.

ఆప్రకటన సంపూర్ణవివరము క్రిందివిధముగనున్నది:

నాకు వలస (ఇమిగ్రేషను) సమస్యలతో చాల ముఖ్యమైన సంబంధము వున్నది. సేనాపతి జాఫ్రీ గారితో ౨౦ యేండ్లనుండిని, కనుక ఇండియా, బర్మాల వలస ఒడంబడికల యందు నాకధికమైన శ్రద్ధకలుగుట సహజమే. ఈఒడంబడికను చదువుటవల్ల నాకధికమైన సంతాపము కలిగినది, వలసకు సంబంధించిన చాలావిషయాలను నేను సంపాదించి భద్రపరచినాను. నేనుఒక అభిప్రాయమును యేర్పరచుకొనగలుగుటకు వాటిలో ముఖ్యముగా చదువవలసినవాటినన్నిటిని, చదువుటకు తగినంతతీరిక లేకున్నను వున్నంతలో నే చదివినాను.

ఇట్లుచదువగా ఈఒడంబడిక చాలా అసౌఖ్యకరమైన భయముతోను పెద్ద తొందరగాను తయారు సిద్ధపరచబడెను. నేను పత్రికలలో చదివినవాటినిబట్టి భయకారణమేమియు నాకుకనబడలేదు. బర్మాలో నివసించుచున్న భారతీయులకు ఇంతకఠినబంధనలను విధించుటకుకూడ నాకేమియు కారణముకనబడలేదు.

అవమానకరములయిన అంశములు

బర్మాలో శాశ్వతనివాసమును కల్పించుకొనుటకు కష్టములకు లోనుచేసికొనుటకు భారతీయులపై మోపబడినది ఈఒడంబడిక వ్రాయబడిననాటికి బర్మాలో స్థిరపడిన భారతీయులకందరికిని బర్మా పౌరసత్వపుహక్కులన్ని పూర్తిగా లభించినట్లు నాయకులంగీకరించుటయే న్యాయముగనుక చర్చించవలసినవిషయమే లేదు. దక్షిణాఫ్రికాలో ఇదివరలో కలిగిన నిర్బంధనలకు నేను పూర్తిగా తెలిసికొనివున్నాను, నిరోధము యేర్పరచబడినప్పుడు ప్రతిసారియు వారు ప్రజాభిప్రాయము తెలిసికొన్న తరువాత శాసనములు చేసెడివారు. ప్రజలు తమఅభిప్రాయము వెల్లడించుటకు అధికమైనవ్యవధిని యేర్పరచినతరువాత చాలాకాలమునకిమ్మటనే వారు శాసనములను చేసెడివారు.

బర్మావలస ఒడంబడికను కడవరకు చాలరహస్యముగా నేవుంచియుండిరి దీనిలోనినిబంధనలు భారతీయులకు చాలనష్టకరముగా వుండునని భారతీయులెవరును ఎన్నడును వూహించివుండలేదు, లోలోపల ఒడంబడిక జరిగినతరువాత అకస్మాత్తుగ దానిని ప్రకటించినారు, బర్మానుఇండియానుంచివిడదీసి చాల కొద్దిసంవత్సరాలుమాత్రమేఅయినది. అంతకుపూర్వము అనేకసంవత్సరాలనుంచి భారతీయులు బర్మాలో నివసించుచున్నారు. అప్పుడు బర్మావారేవిధమైన ఆక్షేపణను తెలుపలేదు. బర్మాను ఇండియానుంచి విడదీసినతర్వాత భారతీయులుబర్మాలోవుండుటకు ఎట్లు అనర్హులైపోయిరి? బర్మానువిడదీయగానే భారతీయులందరును పరులైపోయినారా? లేనిచో వారికిటువంటి కఠినశిక్షలను యెందుకు పెట్టినారు?

దొంగతనము మొదలైన నేరములుచేసినందుకు శిక్షించబడిన అపరాధులతో వీరినిసమానులనుగాచేసి వేలుపటిక్కెట్లనుకూడా యేర్పరచినారే యిది యెంతఅవమానకరము? వీటినిటిక్కెట్లని అనకుండ పాసుపోర్టులు, పెర్మిట్లుఅనిమెత్తటిమాట అన్నంతమాత్రాన వీటివల్లకలిగే అవమానము తగ్గిపోవునా? ఇవిఅవసరమని నిర్ధారణఅయినచో అవిసకమయినవే అని నేనంగీకరింతును.

బర్మావారేకోరిరని ఆక్షేపణ

అనేకసంవత్సరాలనుంచి బర్మాఇండియా దేశాలకు సన్నిహితసంబంధమున్నది ఈరెండుదేశాలవారికి యేవిషయములోను వివాదములులేవు. పాశ్చాత్యదేశాలనుంచి విదేశీయులు ఇండియాకు రాకపూర్వం అనేకశతాబ్దాలనుంచి యీరెండు దేశాలవారును అధికమైనస్నేహముకలిగివున్నారు. ఈరెండుదేశాలకు విజ్ఞానములోకూడ చాల సంబంధమున్నది, పాశ్చాత్యులుఇండియాలోవీరికిగా విదేశీయులుగాభావించబడుదురో అదేఅర్థములో బర్మాలోవున్న భారతీయులను ఇండియాలోవున్న బర్మావారును విదేశీయులుగాభావించబడరు. అనేకవందలసంవత్సరాలనుంచి యీరెండుదేశాలకు వాణిజ్యవ్యాపారములు జరుగుచున్నవి. ప్రజలరాకపోకలుజరుగుచున్నవి. ఇండియానుంచి ప్రజలునిరాక్షేపముగా బర్మావెళ్లిఅక్కడ నివసించుచున్నారు. కనుక యీఒడంబడికలోయిలాటినిబంధనలు వుండవలెనని బర్మాజాతికిచేరినవారు గట్టిపట్టుపట్టినందుననే యీనిబంధనలుచేయబడినవని నేనెంతమాత్రమునమ్మజాలను. నిరంకుశమైన యీఒడంబడికవల్ల యీరెండుదేశాలకుకూడా అపఖ్యాతికలిగినది. ఈఅపఖ్యాతికలుగదగినదికాదు.

ఈరెండుదేశములుకూడ బ్రిటిషువారి అధీనములోవున్నవని యీఒడంబడిక మోటుగాజ్ఞాపకముచేయుచున్నది. ఇండియారాజ్యాంగశాసనమువల్ల ఇండియాకును బర్మారాజ్యాంగశాసనమువల్లబర్మాకును నిజమయినస్వాతంత్ర్యం కలుగనేలేదు. ఈరెండుదేశములును పూర్తిగాఅభివృద్ధిని పొందుటకు యీశాసనములు అవకాశములను కలిగించుటలేదు.

నిజముగామూడవవారికే లాభము

ఈఒడంబడిక బర్మాప్రజలకు సంతృప్తికరమైనదని బర్మాప్రధానమంత్రి అనుకొనుచుండవచ్చును. వారికటువంటి అభిప్రాయమున్నయెడల నేనుచేసినయీప్రకటనవారికి సంతృప్తికరముగావుండదు. బర్మాప్రధానమంత్రికినిజముగా యిటువంటి అభిప్రాయమువున్నచో అదిసరియయినది కాదని వారుత్వరలోనే తెలుసుకొనగలరు వారుబర్మాప్రజలకు దీనివల్లనష్టమునుకలిగించిరేకాని యేవిధమయినలాభమును కలిగించలేదు. బర్మాలోనివసతులన్నిటిని పోటీలేకుండా తామొక్కరేఅనుభవించవలెనని కోరుచున్న తెగవారికి ప్రధానమంత్రి పూర్తిగాలొంగిపోయినాడు.

బర్మాలోధనమును, భూములను సంపాదించుటకు వెళ్లినపాశ్చాత్యులున్ను, భారతీయులునుకూడ యీధనాపహరణలో భాగస్వాములే పాశ్చాత్యులు తుపాకులనుధరించియీదేశములో ప్రవేశించిరి, భారతీయులుబర్మావారి అనుమతితో ఆదేశంలో ప్రవేశించిరి. ఇదేభేదము. ప్రపంచములో అన్నిదేశాలలోను ఆదేశీయులఅనుమతితోనే భారతీయులుస్థిరపడిరి. కానిపశుబలప్రయోగమువల్ల స్థిరపడలేదు. బర్మావారిసద్భావములేకుండ భారతీయులాదేశములో ఒక్కరోజైననువుండలేరు

బర్మాకును, ఇండియాకును స్వాతంత్ర్యమువచ్చువరకువలసనుగురించి ఒడంబడిక జరుగకూడదు. ఎప్పటికయినను యీరెండుదేశములకు స్వాతంత్ర్యమురాకమానదు. స్వాతంత్ర్యంవచ్చిన తర్వాత యీసమస్య సహజముగానే పరిష్కారమగును. పరస్పరాంగీకారం కలిగిననేగాని ఒకదేశమువారు మరిఒకదేశములోకి వెళ్లలేకపోయినంతవరకును. అట్టివిషయానికిదూరమైనాను. ఈఒడంబడిక అంతర్జాతీయ న్యాయములో ప్రతిబంధకముకూడా విరుద్ధమేగనుక దీనినివెంటనే రద్దుచేయవలెనని చెప్పుటయే నాముఖ్యోద్దేశము. రాయబారములనుజరుపుటకు అంగ్లేయులుపంపకుండ ఇండియాప్రభుత్వమువారొక భారతీయునే బర్మాకుపంపినంతమాత్రమున యిదిమరింతఅసమర్థనీయమేఅగును, గాని సమర్థనీయముకాదు. ప్రజలకుయిష్టములేనిపనినిచేయవలసివచ్చినప్పుడు అంగ్లేయునిపంపకుండ భారతీయులనుపంపుట మొదటినుంచి ప్రభుత్వమువారికి అలవాటయినపద్ధతేగాని క్రొత్తపద్ధతిగాదు. బర్మాలోవున్న భారతీయులు దీనిలోనినిబంధనలకంగీకరించిరనుట అప్రస్తుత ప్రసంగమేఅగును. బర్మాలోనిస్థిరాస్తులవ్యాపారములున్న భారతీయులకు మాత్రమేకాకుండా భారతజాతికంతటికినికూడ యీఒడంబడిక అవమానకరమే. బర్మాలోని భారతీయులుదీనికంగీకరించిరనుట ప్రస్తుతమే అనుకున్నా వారందరుఅంగీకరించినట్లు బలమయిననిదర్శనము చూపవలెను.

"ఆదివరకు బర్మావారుచేయుచున్న పనులలోనుంచి వారినితొలగించి ఆపనులలో భారతీయులు ప్రవేశించిరనుటకు నిదర్శనాలేమియుకనబడలేదు. ఇంతకుపూర్వము బర్మాలోపనిచేసేబర్మావారిసంఖ్య చాలనందున భారతీయులనుకూడ పనులలో నియమించుచున్నారుగాని బర్మావారినితీసివేసి వారిస్థానములో భారతీయులనునియమించి వుండలేదు" అని బాక్స్టర్ సంఘమువారినివేదికలోవున్నది. కనుకయీఒడంబడికలో బర్మాలోనిభారతీయులపనిపాటలవిషయములో యిటువంటినిరోధముల నేర్పరచుటకు బాక్స్టరుసంఘంవారి నివేదికవల్ల యేవిధమైనకారణముకనబడుటలేదు.

వాగ్దానభంగము

బర్మా రాజ్యాంగశాసనము ఆమోదించబడినప్పుడు బ్రిటిషుమంత్రివర్గమువారు యొక్కప్రకటనలనుచేసిరో మనమిప్పుడు తెలుసుకొనుట అవసరము. అప్పుడు బ్రిటనులో దేశరక్షణ, సంపుటీకరణశాఖల మంత్రిగానుండిన సర్ థామస్ ఇనిస్కిప్ యిట్లుచెప్పియుండిరి:—

"బ్రిటనుజాతివారు ఇండియాకు వెళ్లినప్పుడు వారిలో విభేదములను యేర్పరచవుద్దేశము ప్రభుత్వమువారికియెట్లులేకుండెనో ఇండియానుంచి బర్మాకువెళ్లినవారిలోస్థిరపడిన బ్రిటిషుపౌరులలోను భారతసంస్థానాలప్రజలలోను విభేదాలనుకలిగించేవుద్దేశ్యముయెంతమాత్రముకూడ యెంతమాత్రములేదు" పనిపైపుణ్యములేని భారతీయులు బర్మాకువచ్చువిషయములో తగినయేర్పాటులనుచేయుటను గురించి ఇండియా సైమనుతో ఆలోచించవలెనని బ్రిటిషుప్రభుత్వమువారు బర్మాగవర్నరుకు తెలియజేసిరి. ఇండియానుంచి ప్రజలుబర్మాకువెళ్లుటకు యేవిధమైన నిరోధమునుకలిగించుట బ్రిటనుప్రభుత్వమువారికిష్టములేదుకాని నిపుణులుకానికార్మికులు యిండియానుంచిబర్మాకువెళ్లువిషయములో నిరోధముయేర్పడవలెను. కానిఈవిషయములో సులభముగా నిబంధనచేయజాలము అని పార్లమెంటుసభలో అప్పుడుయిండియామంత్రిగావున్న బట్లరుగారుచెప్పిరి.

వ్యాయస్థానములో యీశాసనముచట్టంలోని శిక్షలకు అర్థనిర్ణయముచేసేటప్పుడు యిటువంటి ప్రముఖులఅభిప్రాయాలు పనికిరావు. కానిరాజకీయముగా వీటినిగురించిఆలోచించినప్పుడు యిటువంటిప్రముఖులఅభిప్రాయాలకు ప్రాముఖ్యతనివ్వకున్నంతవరకు యేమీవుండవలెను. పైనతెలుపబడిన వారిద్దరిఅభిప్రాయాలకు యీఒడంబడిక కేవలము విరుద్ధమయినది. ఇండియాలోయిప్పుడు బాధ్యతగలవారందరు యీతిర్మానమునుపూర్తిగా నిరసించుచున్నందుకు నేను చాలా సంతోషిస్తున్నాను.

---

౧ సంవత్సరము చందా
౬ రూపాయిలు
౬ నెలలకు
౩ రూ.
బ్రిటిషిండియాలో
[illegible] సంవత్సరం చందా
౫-౮-౦ [illegible]
పాతపత్రికలకు
వెల ప్రత్యేకము.

గోలకొండపత్రిక

Golkonda Patrika

PUBLISHED ON EVERY MONDAY AND THURSDAY

The only
Popular Paper
That reaches
The masses
In the Dominions
Best Medium
for
Advertisement

Volume 16 **Hyderabad-Dn** **Thursday 4th September 1941** **Number 35**

దక్కన్ మాతయొక్క తలంపు

శ్రీ-శ్రీ-శ-నిజాం ప్రభువుగారు సుదేవక్కన్ లో ౧౯ మెహరునాడు ఇట్లు వ్రాసినారు.

ఈసంగతియూ తెలియనిదికాదు. మే ముకొఱా యెరుగుదుము, అదేమనగా: ప్రతి ప్రాణికెన్నడైనా ఒకనాడు చావు వచ్చితీరును. ప్రేమ గలమాతల్లి తగినవయస్సున (అనగా౭౦ ఏండ్లకు) ఈమర్త్యలోకమునుంచి శాశ్వతమగు లోకమునకు ప్రయాణముచేసినది గదాయనియు, దైవము స్తుతింపబడుగాక. ఆమెయున్న తపదవులన్ని టినిపొంది ప్రాపంచిక సుఖములను తనివిదీరననుభవించిన తరువాత సంతృప్తి చెందినమనస్సుతో నామెయాత్మ ఏహంగముపైలోకమున కెగిరిపోయెననియూ మనస్సు సంతోషించుచున్నప్పటికిని, ఏనాడు మేము మాతృసేవనుండి తప్పింపబడితిమో, అప్పటి నుండి మాతృసేవాదివ్యముఖసమ్రాంతము గామురి పిటిరోయెనగదాయని మాహృదయము ఆందోళన పొందెనది.

ఇప్పుడు, ప్రతిదినముఆమెయొక్క పవిత్రముగు గోరినిదర్శించి మనస్సును సంతోషపరచుటయును ఆమెవిశ్రాంతి గొనుచున్న స్థలమునవలోకించి కన్నులపండువు చేసుకొనుటయు, ఆమెధూపాపితము చేయబడినచోటుకు ప్రదక్షిణముచేయుచు, యిట్టిఉభయలోక శాశ్వతమగుమహాభాగ్యమునంది మేమురారగులము కాలేదుగదా?

"ఆమెప్మరణము పాఠ్యదమగుమగాక!"

"చాలుసీమాత్రమే, నాకుచాలుచాలు"

అనుకొనుచు సంతోషించుటయే మాకర్తవ్యము పొరాంశమేమనగా, భయాశుకుడినము నా డుగావి ఇట్లుమార్చుకొనినవాడుగాని మేముమా తల్లిగారిసందర్శన భాగ్యమునుపొందగలమని మేము తాలించుచున్నాము. ఏలయనగా, పవిత్రశాస్త్రములు మాకే అఖండప్రదమగునమ వార్తనుఅందచేయుచున్నవి! విచారము చెందవలసినపనిలేదు- ప్రతికార్యము, నిర్ణీతసమయమున జరుగగలదు. కానిమానవునకు ఓపిక, నిగ్రహముఅవశ్యకములు. బాగుబాగు! ఎంతమంచి వాగ్దానములు!!

రవీంద్రుని ప్రశంస

ప్రభువుగారుచేయుట

శ్రీ-శ్రీ-శ-నిజాం ప్రభువుగారు ౧౧ మెహరునాటి సుదేవక్కన్ లో రవీంద్రనాథ టాగూరుగారిని గురించి పార్సీభాషలో ఈవిధంగా వ్రాసినారు.

"బెంగాల్ కవి సర్ రాబింద్రనాథటేగోరు" కొన్ని ఏండ్లక్రిందట అతడు హైదరాబాదుకు వచ్చియుండెను-మాకు అతని కలుసుకొను అవకాశం కలిగెను-అతనితో మాట్లాడినప్పుడు అతడు విజ్ఞానపరులలో చేరినవారని మాకు తెలిసెను-అతని కవితలక్షణము మాకు తెలియదు- ఎందుకంటే అది బెంగాలీభాషలో ఉన్నది- మాకు ఆభాషరాదు- మొత్తముపై అతనితో మాట్లాడినప్పుడు అతడు మానవరత్నమనియు గొప్పగుణవంతుడనియు విశదమయ్యెను- మొత్తానికి అతడు చనిపోయినందున మాకు విచారంకలిగింది-బెంగాలు ఒకగొప్పకవిని పోగొట్టుకొని గొప్పనష్టాన్ని పొందినది- ఆ నష్టాన్ని పూరించుట కష్టమేకాదు- అసంభవము.

చిన్న బసవేశ్వరావతారం

చిన్న బసవేశ్వరావతారము నేనే అనివాదించే సిద్దీఖ్ దీల్ దార్ అనేఅతన్ని ఒకడుపొడిచిచంపినాడినది. సిద్దీఖు చావకుండా చికిత్స పొందివచ్చినది కేసువిచారణ సెషనులో జరుగుచూఉండినది పాఠకులకిదివరకే తెలుపబడినది ఖూనీచేయబోయినవాని పేరు హాకిం మ॥అబ్బాసు. న్యాయమూర్తి విచారణచేసి నేరముస్థిరపరచి నిందితునికి ౫ ఏండ్ల కఠినమగు జెయిలుశిక్షవిధించిరి. పైగా దొంగతనం చేసినందులకని ౬ నెలలు ఎక్కువశిక్ష కూడావిధించిరి-

---

ఛత్తారీనవాబుగారి కార్యక్రమము

ప్రధానమంత్రిగారగు నవాబుఛత్తారీగారు ఈ దినముగురువారము ౨౯ మెహరునాడు రాత్రి ౭-౫౫ గంటలకు రేడియోద్వారా హైదరాబాదుప్రజలకు తమసందేశాన్ని వినిపించుచున్నారు.

... ...

బల్దియాసంఘమువారు నవాబుగారికి స్వాగతపత్రాలు సమర్పించనున్నారు.

... ...

నవాబుఛత్తారీగారు ౩౦ మెహరు శుక్రవారము నాడు నమాజును మక్కామసీదులో చేయనున్నారు.

గ్రంధనిషేధము

గద్దెలింగయ్యగారు రచించిన "క్రాంతిగీతములు" అనుగ్రంధము హైదరాబాదురాష్ట్రములోని షేధింపబడినది.

"రైతు" అను అణాగ్రంధమాలవారి గ్రంధము నిషిద్ధమైనది-

సంస్థానస్త్రీమహాసభ

హైదరాబాదు

హైదరాబాదుస్టేటుస్త్రీలకాన్ఫరెన్సు ౧౯౪౧ నవంబరు రెండవవారములో జరుగును. దానికిసంబంధించినవివరాలుముందు తెలుపబడును. స్త్రీజనాభివృద్ధికి శిశువుల అభివృద్ధికి సంబంధించిన తీర్మానాలను ప్రజలూహించగలరు. అట్టివాటిని మిసెస్ యల్-యజ్ గుప్తా సోమాజీగూడా హైదరాబాదు అనువిలాసానికిపంపగలరు.

కాచీగూడా ఆర్యసమాజం ఎన్నికలు

హైదరాబాదు[దక్కన్], మెహరు౧౭.

ఈక్రిందివారు ఎన్నుకొనబడినారు:

౧ సంరక్షకుడు-శ్రీయుత శివప్రసాదు గారు,
౨ అధ్యక్షులు-మూరపుచంద్ర (వకీల్ హైకోర్టు) గారు,
౩ ఉపాధ్యక్షులు- ప్రభుదయాల్ గారు,
౪ మంత్రి-కె. ప్రేంరాజు గారు.

పుస్తకశోధన

హైదరాబాదునగరములో ఖతీబ్ అనునతనివద్ద జిన్నాగారిసోదరియగు (మిస్) జిన్నాకన్యను గురించి వికారముగావ్రాసిన ఉర్దూగ్రంధాలు ప్రతులుఉన్నవాఅని స్థానికపోలీసువారు శోధనచేసిరి. గ్రంధాలుదొరికినవి, వాటినిజప్తీచేసి తీసుకొనిపోయిరి

సికింద్రాబాదు కంటోన్మెంటుబోర్డు

పైబోర్డులో ఉపాధ్యక్షులుగా డాక్టర్ ఏ. జీ. నారాయణరావుగారు ఎన్నుకొనబడినారు-

---

అమెరీగారి ప్రకటనపై ముస్లింలీగు ఆగ్రహము

ముస్లింలీగు కార్యవర్గమువారు బొంబాయిలో జిన్నాగారియింటిలో అగస్టు ౨౪వతేదినాటితో ఆలోచనలను పూర్తిచేసిరి- లీగువారు గావించిన తీర్మానములలో అమెరీగారు సాక్షిస్థానమును ఖండించుచు చేసినఉపన్యాసము బ్రిటిషుప్రభుత్వమునకు విశ్వాసప్రోత్సాహము కలిగించుచున్నదనియు, అమెరీగారిమాటలను ఇపుడు ఖండించనిచో ముస్లింలీగు తనవిధానమును మార్చుకొనవలసివచ్చుననియు. ముస్లింలీగువారలను వైస్రాయి తనకార్యవర్గములో చేర్చుకొనకూడనట్టియు ఒప్పుచేరినముస్లింలీగుసభ్యులను అమెరీగారు ప్రశంసించుటయు నింద్యములనియు, హిందువుల సంతృప్తికొఱకే ఇపుడు వైస్రాయి గారికార్యవర్గవిస్తరణ చేయబడినదనియు, హిందువులు మతకల్లోలములను వ్యాపింపజేయుచున్నారనియు, బీహారుషరీఫు అల్లరులనుగూర్చిన ముస్లింలీగు నివేదికను కెల్లడిచేయకుండ అటంకపరచుట బాగులేదనియు- చెప్పబడియున్నది

కమ్యూనల్ అవార్డు నిరసనము

కలకత్తా. అగస్టు౨౪

సాంఘికపరిష్కారమును (కమ్యూనల్ అవార్డును) రద్దుపరచుటకొరకు భారతదేశ మంతటను ఆందోళనసాగవలెననికోరుచు సర్ పి.సి. రాయ్ గారు నేటిసాయంకాలము "కమ్యూనల్ అవార్డు ఖండనదిన"సందర్భములో యూనివర్సిటీ ఇన్ స్టిట్యూట్ మందిరములో జరిగినసభలో ఉపన్యసించిరి-ఈసభకు డాక్టర్ శ్యామప్రసాద్ ముఖర్జీగారు అధ్యక్షతవహించిరి.

బ్రిటిషువారు కేవలము స్వప్రయోజనములను కాపాడుకొనుటకై యిట్టివిపరీతమైన పరిష్కారమును మన కంటగట్టినారని సర్ ప్రఫుల్లచంద్ర రాయ్ గారు తెలిపిరి

డాక్టర్ ముఖర్జీగారు ప్రసంగించుచు ఇండియా విషయమున వ్యవహారములో ఇంగ్లాండు సమాన దృష్టిని న్యాయమునువదలి ప్రవర్తించుచున్నందుకు అవార్డు ఒక నిదర్శనమనిరి.

యుద్ధవార్తలు

(మొదటిపేజి తరువాయి)

రష్యాకు పసిఫికుమార్గాన అమెరికావారిసామగ్రి- జపానువారి ఆక్షేపణ

పసిఫిక్ ప్రాంతంలో ఏసాకుతో మంటపెట్టవలెనా అని జపానుగణించుకొనుచున్నట్లు కనిపించుచున్నది. ఇపుడు అమెరికావారు రష్యాకు పసిఫిక ప్రాంతంమీదుగా జపానుకుసమీపమున నుండి రష్యాకేపుపట్టణమునకు లాడివోస్టాకుకు రష్యావారికి కావలసిన పెట్రోలు మున్నగుయుద్ధసామగ్రిని పంపించుచున్నారు. సాకులకై గణించుకొనుచున్న జపానుకుతోడేలు, గొర్రెపిల్లకథలోని తోడేలువలె ఇదిఒక సాకుగా కనిపించినది. ముందుగా జపానుపత్రికలలో ఈవిషయముగా జపానుసమీపమునవుండే రష్యారేవులకు అమెరికావారి సామగ్రిపంపించుట అనుమానించదగినదిగానున్నదనియు, జపానుసమీపమందు రష్యాసేనను బలపరచుటకై ఉద్దేశించబడిన పనిగానున్నదని అగస్టు ౨౩ వతేదిన గోలపెట్టబడినది- తర్వాత జపానుప్రభుత్వము వారిపక్షమున జపానులోని రష్యారాయబారికిని, రష్యా ప్రభుత్వమునకునుకూడ లాడివోస్టాకుకు అమెరికావారి యుద్ధసామగ్రి జపానువారి ప్రదేశములచెంతగా పోవుట జపానుప్రభుత్వమునకు ఆందోళన కలిగించుచున్నదని ఆక్షేపణ తెలుపుకొనబడినది, అందుకు రష్యాప్రభుత్వమువారు జవాబిచ్చుచు తమరేవులకు అమెరికాసహాయమును తెప్పించుకొనుటవల్ల జపానుకు ఆందోళన కలుగవలసినపనిలేదని చెప్పుటయేగాక అమెరికారష్యాలమధ్యసాధారణంగా జరిగేవ్యాపారమునకు ఏవిధానగాని అటంకముకలిగించుచో రష్యావారు దానిని విరోధచర్యగా భావించగలరని హెచ్చరికచేసిరి.రష్యావారిసాధారణావసరములు హెచ్చుటయేగాక అన్యాయముగా తమదేశముమీదికివచ్చిన జర్మనులను ప్రతిఘటించుటకుకూడ ఇపుడు అమెరికావారిసామగ్రి ఎక్కువఅవసరమైయున్నదని రష్యాప్రభుత్వమువారు జపానుకు తెలియజేసినారు.

ఇదేవిషయంలో జపానువారు అమెరికాప్రభుత్వానికికూడ తమఆక్షేపణను తెలిపినట్లుకనబడుచున్నది, బహుశా ఈవిషయంలోను, పసిఫికు ప్రాంతంలో జపానుఆశలకును అమెరికా అభిప్రాయఅనుగల సంఘర్షణవిషయంలోను ఇపుడు అమెరికాజపాను ప్రభుత్వాల ప్రతినిధులకు సంభాషణలు జరుగుచున్నవి. జపానుప్రధాని కొనోయిగారు అమెరికాఅధ్యక్షునికి ఏదోఒకసందేశముపంపించినారట అగస్టు ౨౮ వతేదినఅమెరికాలో జపానురాయబారి రూజ్వెల్టుగారితో సంభాషించిరట. తర్వాత ఆ జపానురాయబారి జపానుకుపోయి అగస్టు ౩౦వతేదిన జపానువిదేశాంగమంత్రినిదర్శించిరట. జపానుమంత్రివర్గము ౨౯ వ తేది నాడు సమావేశమై ఈఅమెరికాజపానుల సంభాషణనుగూర్చియు, రష్యాకు అమెరికాసామగ్రి లాడివోస్టాకు మార్గమున పంపించబడుచుండుటనుగూర్చియు ఆలోచించిరట, ఈసంభాషణలు అభయకు ఏవిధంగా తేలునోఏమో!

కాని జపానువారుమాత్రము యుద్ధమునకు తగినసన్నాహాలను మానకుండ చేయుచునేయున్నారు. అగస్టు ౨౨ వతేదిన జపానుమంత్రివర్గమువారు సమావేశమై సాధ్యమైనంత వేగముగా యుద్ధపరికరములను ఎక్కువచేయుటను గూర్చియు, ఇనుము, ఉక్కు, బొగ్గు మున్నగుముఖ్యములైనవస్తువులను తూర్పుఆసియాప్రాంతమునందిరుయే చాలినంతవరకు సంపాదించుకొను ఏర్పాటునుగూర్చియు, జపానులో ప్రజలజీవనము బాగుగానుండుటకై ఏర్పాటునుగురించియు ఆలోచించి క్రొత్తఏర్పాటును ఆమోదించిరట. బ్రిటిషువారును, అమెరికావారునుజపానునువిరోధకత్తెరలో పెట్టుటకు యత్నించుచున్నారు. జపానుప్రభుత్వము వెంటనే చర్యతీసుకొనవలెనని జపాను పత్రికలు ఘోషపెట్టుచున్నవి- జపానుమంత్రివర్గము అగస్టు ౨౫వతేదిన జపానులోని పరిశోట్లకార్మికులను నిర్బంధముగా ప్రభుత్వముచెప్పినపనులను చేయించుటకై రిజిస్టరు చేయించునట్లు ఆజ్ఞచేయించినారు- జపానుప్రభుత్వమువారి ఒత్తిడిచేతనే అయియుండవచ్చును, ఇండోచైనాఅధికారులు ఇండోచైనాలో జపానుసేనల సంచలనములను గూర్చి ఖరిపెట్టివార్తను బయటికిపంపరాదని ఆజ్ఞగావించినారు- అనగా ఇండోచైనాలో జపానువారుచేసే సైనికసన్నాహములనుకేటినో వాకరహస్యముగా దాచిపెట్టుటకు ఈఆజ్ఞచేసి యుందురని అందరిలో వారు అనుకొనుచున్నారు. ఇండోచైనాతో జపాను ఒప్పుకొన్నప్రకారం కంటెఎక్కువ సైనికులనుమాత్రమే ఇండోచైనాలోనుంచవలెను. కానిఇపుడు ౧౫౦౦౦౦మంది జపానీయసైనికు లుంచబడినారు-ఈసేనలో చాలా ఎక్కువ భాగము కాయిలాండుసరిహద్దు పంపబడుచున్నదట.

బ్రిటిషువారును పసిఫిక్ ప్రాంతంలో ఉండే తమప్రదేశాలకు ఉపద్రవం రాకుండుటకై మలయాలో సేనలను ఎక్కువచేయుచునే యున్నారు-అగస్టు౨౮ వతేదిన మరికొన్ని సేనలు చేర్చబడినవి-జపానులోఉండే బ్రిటిషుప్రజలు లేచిరావలసినదని బ్రిటిషుఅధికారులచే కోరబడినారు.

అమెరికావారు మానిలా సముద్రములో స్రేలుడు మందుగనులను వేయించినారు.

రూజ్వెల్టుగారితో సంభాషణనుగూర్చి చర్చిలుగారి ఉపన్యాసము

చర్చిలుగారు అగస్టు ౨౪ వతేదిరాత్రి తాను అట్లాంటిక సముద్రంలో ఒకరహస్యస్థలమందు అమెరికాఅధ్యక్షుడగు రూజ్వెల్టుగారితో సంభాషించిన సంగతులనుగురించి బ్రాడ్ కాస్టు ఉపన్యాసముచేసిరి జపానుతోవ్యవహారమును సౌమ్యముగాపరిష్కారము చేయుటకై అమెరికాప్రయత్నించుచున్నదనియు, జపాను క్షేమమునకు అన్యాయమైన నష్టము రానివిధమున పరిష్కారముచేయుటకై యత్నించుచున్నదనియు, అదివకవరనిచో, బ్రిటను అమెరికాపక్షమున చేరగలదని యు చెప్పిరి

తాను రూజ్వెల్టుగారితో కలిసి ఆలోచించిన యుద్ధాశయములనుగురించిచెప్పుచుచర్చిలుగారు ఇకముందుయుద్ధము తేరాబోదని తాముఆశించలేదనియు కాని యుద్ధములు రాకుండునట్లుగా తాము గట్టిభద్రతనుచేర్పరచుకొని తప్పుచేసినజాతులను నిరాయుధులనుగ చేయగలమని ఉద్దేశించబడినదనియు చెప్పిరి క్రొత్తఅటంకములను ౧౯౧౯లోవలె పెట్టదలచుకొనలేదనియు పెద్దజాతిఏదిగాని పరిశ్రమవ్యాపారములతో తమదేశానికిని తమప్రజలకును గౌరవమైనజీవనము కల్పించుకొనలేకుండ అటంకములుపెట్టకుండుటయే ప్రపంచానికి క్షేమమని తాము తలచితిమనియు చర్చిల్ గారు చెప్పిరి.

తర్వాత చర్చిల్ గారు నార్వే, జెకోస్లావేకియా, పోలెండు, ఫ్రాన్సు, హాలెండు,బెల్జియం. గ్రీసుల ప్రజలను ధైర్యముతెచ్చుకొని యుండవలెననియు, వారలపక్షమున పోరాడుటకు సిద్ధులారు లు సిద్ధమగుచున్నవనియు ప్రబోధించిరి.

కుదకు వారు రష్యాయుద్ధమైనతర్వాత జర్మనులు, బ్రిటనుమీదికివత్తురనియు, బ్రిటనునుజయించినచో అమెరికామీదికి పోదురనియు చెప్పుచు, బ్రిటనును జయించజాలరని చెప్పిరి

భారతీయసేనలకు ఆస్ట్రేలియా అధికారులు

సింగపూరులో సైనికాధికారిత్వ శిక్షణమునుపూర్తిచేసికొని అగస్టు౨౭వతేదిన ౩౦మందిఆస్ట్రేలియనులు బయటపడినారు. వారలుఆస్ట్రేలియాసేనలోనో, బ్రిటిషుసేనలోనో, భారతీయసేనలోనో చేరగలరు- కానిమలయాలో సేవచేయవలెననుమాటలేదు- ఆస్ట్రేలియావారలు అన్యదేశములో సైనికాధికారుల పనిచేయుటకిదేమొదటిసారి- బ్రిటిషుసేనలోను భారతీయసేనలోను భారతీయులు అధికారులుగనియోగించబడుటకు ఇదేమొదటిసారి-

అమెరికావారు మార్టినిక్కును నాజీలకుపోనీయరు

అమెరికా శాసనసభయందు సెనేటుయొక్క విదేశాంగవ్యవహార సమితిసభ్యుడగు కొన్నాలీగారు అగస్టు౨౪వతేదిన ఇట్లుపలికినారు:-

"విషీప్రభుత్వము మార్టినిక్ దీవినిగాని, ఈగోలార్థప్రాంతమందు అటువంటి మరేప్రదేశమునుగాని జర్మనులనాక్రమించుకొననిచ్చుచో, మేము (అనగాఅమెరికా)ఆదీవినిగాని,అటువంటిమరేదీవినిగాని ఆక్రమించి అక్కడమాసేనలనుపెట్టగలము

జర్మనీకి స్పెయిను పనివాండ్రు

జర్మనుపనివాండ్రతో సమానముగానవాక్కున స్పెయినుజాతీయులకొసగునట్టి ఒకఒడంబడిక పై అగస్టు ౨౮వతేదిన స్పెయినుప్రభుత్వదిశియాంగ శాఖకార్యాలయములో ఉభయపక్షములవారలును సంతకములనుచేసినారు. జర్మనుపనివాండ్రను స్పెయినుపనివాండ్రను పరస్పరముదినిమయము చేసికొనుటకై పోయినజూలైలో ఒకఒడంబడిక కుదిరియుండెనుగదా? ఇపుడుసంతకముచేసిన ఒడంబడికయుద్దేశ్యము కేవలముస్పెయిను పనివారలను జర్మనీకిపంపించుట మాత్రమే-

---

కరువుదోపిళ్లు

(స్వ-వి)

గొడుమూరు ఖమ్మంతాలూకా ౨౨-౧౧-౫౦

ఈమధ్య కరువుకరువుఅని ఖమ్మంలో పెద్దదోపిడిజరిగినదనువార్త పల్లెగ్రామాదులకువ్యాపించి ఖమ్మంతాలూకాలో చాలా గ్రామాదులయందు దోపిడీలుజరిగినవి. అదేప్రకారము ఈ గ్రామములో హరిజనులు వారికంట కమ్మ,కాపు తురకలుకలిసి ఇండ్లలోగింజలుదోచుకోవటానికి బయలుదేరినారట, ఈగ్రామములో అధికారుల పేరుపడినవారుయిద్దరుముద్దుకునున్నారు- కానివారివిఅందలేదు. ఉరుముమెరుమిలేని పిడుగుపడినట్లు ఈపెద్దగుంపు బొగాకల్లు ప్రాగి వాకలిపిచ్చియనే అదేదాని పటిబస్తాలపాతరతీసి అందులోమూడుబస్తాలుంపుంచి తక్కినవన్ని ఎత్తుకొనిపోయినారట- యిప్పుడుదానికి తిండిగింజలులేక అలమటిస్తూవున్నదట, పుట్టెడుసంతుం, ఏదుంగింజలువున్న పదియిండ్లుదోచుకున్నారట? గింజలు భాగాలవారిగా పంచుకున్నారట పాపంహరిజనులకు తలామానెడు (రెండుశేర్లు) జొన్నలువచ్చినవట- గుంపులో పెద్దలకు తలాపదేసిమానికెల ౨౦ శేర్లు భాగంవచ్చినదట- ఈసంగతి పోలీసువారితో చెప్పుటకు ఖమ్మంవెళ్ళినారు-

---

Printed and Published by G. Ramakrishna Reddy at the Golkonda Power Press Hyderabad Dn. Editor S. Prathapa Reddy B. A. B. L.